www.akshratimes.com
తెలుగు దినపత్రిక
# అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
RNI.NO : APTEL/2022/90211
సంపుటి : 04 సంచిక : 032 పేజిలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com ఆదివారం 17 - 05 - 2026
Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



బండి భగీరథ్‌కు షాక్.. దేశం వీడకుండా లుకౌట్ నోటీసులు




## కూటమి పాలనలో అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయి

- వైసీపీ అధినేత జగన్
- కూటమి పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్న జగన్
- రాష్ట్రం అభివృద్ధి చెంది ఉంటే రెవెన్యూ కూడా పెరగాలి కదా అని ప్రశ్న
- ఆదాయం తగ్గిపోవడాన్ని ప్రభుత్వం సంపద సృష్టి అని ఎలా పిలుస్తుందన్న జగన్

# రాష్ట్రవ్యాప్తంగా ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్‘

- నా జీవితాశయం ఇదే.. ఈ నాలుగు కార్యక్రమాలే నా ప్రాధాన్యం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- పరిశుభ్రత, పేదరిక నిర్మూలన, జనాభా పెరుగుదల, భూ రికార్డుల ప్రక్షాళనే తన ప్రాధాన్యతలని స్పష్టం చేసిన సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్‘ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు
- ఉత్తరాంధ్ర నుంచి వలసలు పోవద్దు, ఉత్తరాంధ్రకే వలసలు రావాలన్నదే తన సంకల్పమని వెల్లడి
- గత ప్రభుత్వ పాలనను ‘గొడ్డలి పార్టీ‘గా అభివర్ణిస్తూ, విధ్వంసానికి, అభివృద్ధికి ఉన్న తేడాను గమనించాలని ప్రజలకు పిలుపు
- నరసన్నపేట నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులను మంజూరు చేస్తూ వేదికపై నుంచే హామీ



**శ్రీకాకుళం :**

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జరిగిన ‘స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర‘ ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. తన మనసుకు దగ్గరైన నాలుగు కార్యక్రమాలే రాష్ట్ర భవిష్యత్తుకు మూలస్తంభాలని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చే ‘స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర‘, పేదలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలు, జనాభా సమతుల్యత, భూ రికార్డుల ప్రక్షాళన తన జీవితాశయమని ఆయన స్పష్టం - మిగతా 2 లో

# రాయల్ ఎన్ ఫీల్డ్ బండెక్కిన చంద్రబాబు





- శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబు
- ‘స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర‘ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- పోలీసులు ఏర్పాటు చేసిన హెల్మెట్ బ్యాంక్‌కు ప్రశంసలు
- హెల్మెట్ ధరించి రాయల్ ఎన్ ఫీల్డ్ బైక్‌పై కూర్చున్న చంద్రబాబు
- సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో

**అమరావతి :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అందరినీ ఆశ్చర్యపరిచారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో భాగంగా ఆయన హెల్మెట్ ధరించి, రాయల్ ఎన్ ఫీల్డ్ క్లాసిక్ 650 బైక్‌పై ఎక్కారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. - మిగతా 2 లో

## పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్‌కు రూ.10 పెరిగే అవకాశం!




- శుక్రవారం లీటర్‌పై రూ.3 పెంపు
- సమీప భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం
- దశలవారీగా రూ.10 పెంచే అవకాశం

# విదేశాల్లో ఉన్నా సొంత దేశంలో ఉత్సవానికి హాజరైనట్టుగా ఉంది

- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- విదేశాల్లో ఉన్న విషయాన్ని మర్చిపోయా.. సొంత దేశంలో ఉత్సవానికి హాజరైనట్టుగా ఉంది
- నెదర్లాండ్స్ లోని ది హేగ్ లో ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మోదీ
- ఆర్థిక, సాంకేతిక రంగాలలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్య
- సెమీకండక్టర్ల తయారీ రంగంలో వేగంగా ముందడుగు వేస్తున్నామన్న ప్రధాని



**ఢిల్లీ :**

భారతదేశం ప్రస్తుతం ఆర్థిక, సాంకేతిక రంగాలలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని మోదీ అన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా ‘ది హేగ్‘ నగరంలో ఏర్పాటు చేసిన ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశం సాధిస్తున్న డిజిటల్ ప్రగతిని, ప్రవాస భారతీయుల సేవలను ఆయన కొనియాడారు.ప్రస్తుతం డిజిటల్ చెల్లింపుల రంగంలో భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని ప్రధాని గర్వంగా ప్రకటించారు. దేశంలో ఇప్పుడు నెలకు ఏకంగా 20 బిలియన్ డాలర్ల మేర డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయని వెల్లడించారు. సాంకేతిక రంగంలో మన దేశం ఎంతో ప్రగతి సాధించిందని చెప్పారు. ఒకప్పుడు భారత్‌లో కేవలం 4 యూనికార్న్ స్టార్టప్ సంస్థలు మాత్రమే ఉండేవని, కానీ నేడు వాటి సంఖ్య 100కు చేరిందని గుర్తుచేశారు. భవిష్యత్తు సాంకేతికతకు అత్యంత కీలకమైన సెమీకండక్టర్ల తయారీ రంగంలోనూ భారత్ వేగంగా ముందడుగు వేస్తోందని, దానికి సంబంధించిన పనులు క్షేత్రస్థాయిలో చురుగ్గా సాగుతున్నాయని పేర్కొన్నారు.నెదర్లాండ్స్‌లో ఉన్న భారతీయుల ప్రేమ, ఉత్సాహాన్ని చూస్తుంటే తాను విదేశంలో ఉన్నాననే సంగతి మర్చిపోయానని, సొంత దేశంలో ఏదో ఉత్సవానికి హాజరైనట్లు అనిపిస్తోందని ప్రధాని భావోద్వేగానికి లోనయ్యారు. నెదర్లాండ్స్ నాయకత్వం ఎప్పుడు కలిసినా అక్కడి భారతీయ సమాజం చూపిస్తున్న ప్రతిభను, క్రమశిక్షణను ప్రశంసిస్తూనే ఉంటుందని చెప్పారు. తరాలు మారి, దేశాలు మారినా - మిగతా 2 లో

# నా వ్యాఖ్యలను వక్రీకరించారు

- భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్
- నకిలీ, బోగస్ డిగ్రీలతో వృత్తిలోకి ప్రవేశించే వారిని ఉద్దేశించి వ్యాఖ్యానించినట్లు వెల్లడి
- కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆవేదన
- భారత యువత పట్ల తాను గర్వపడుతున్నానన్న జస్టిస్ సూర్యకాంత్



**ఢిల్లీ :**

కొంతమందిని తాను పరాన్నజీవులుగా లేదా బొద్దింకలుగా పోల్చిన వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పందించారు. ఒక కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని ఆయన వివరణ ఇచ్చారు. నకిలీ, బోగస్ డిగ్రీలతో ఈ వృత్తిలోకి వచ్చేవారిని ఉద్దేశిస్తూ తాను ఆ వ్యాఖ్యలు చేశానని అన్నారు. ఇలాంటి వారే మీడియా, సోషల్ మీడియాతో పాటు ఇతర రంగాల్లోకి చొరబడ్డారని అన్నారు. అందుకే అలాంటి వారిని పరాన్నజీవులుగా పేర్కొన్నట్లు తెలిపారు. కానీ మీడియాలో కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.భారతీయ యువత పట్ల - మిగతా 2 లో

## భోజ్‌శాల తీర్పు బాబ్రీ మసీదు తీర్పులాంటిదే

- ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ
- భోజ్‌శాల తీర్పు బాబ్రీ మసీదు తీర్పును పోలి ఉందన్న ఒవైసీ
- ఇది కూడా నమ్మకం ఆధారంగానే ఇచ్చిన తీర్పు అని విమర్శ
- ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశాభావం




## మొత్తం మహిళా లోకాన్నే అవమానిస్తున్నారు




- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత
- అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్న కవిత
- సమరయోధుల పెన్షన్లు అందించే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్
- ఉద్యమకారులను గుర్తించే కమిటీలో మహిళకు స్థానం లేకపోవడంపై విమర్శ

## బండి భగీరథ్ కేసులో మేడ్చల్ కోర్టుకు హాజరైన బాధితురాలు




- మేజిస్ట్రేట్ ఎదుట స్టేట్‌మెంట్ ఇచ్చిన బాధితురాలు
- ఇప్పటికే రెండుసార్లు వాంగ్మూలం ఇచ్చిన బాధితురాలు
- తాజాగా బాధితురాలితో పాటు తల్లి స్టేట్‌మెంట్ రికార్డు

**హైదరాబాద్ :**

బండి భగీరథ్ పోక్సో కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో బాధితురాలు తన తల్లితో కలిసి మేడ్చల్ కోర్టుకు హాజరై, మేజిస్ట్రేట్ ఎదుట స్టేట్‌మెంట్ ఇచ్చింది. బాధితురాలు ఇప్పటికే రెండుసార్లు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చింది. తాజాగా, బాధితురాలితో పాటు తల్లి స్టేట్‌మెంట్‌ను కూడా పోలీసులు రికార్డు చేశారు.తన కుమార్తెకు బలవంతంగా మద్యం ఇచ్చి, బలహీనస్థితిలో ఉన్న సమయంలో బండి భగీరథ్ ఒత్తిడి చేసి అనుచితంగా - మిగతా 2 లో

# 25 ఏళ్ల తర్వాత తెలంగాణలో ‘ఎస్ఐఆర్’

- జూన్ 15 నుంచి ప్రక్రియ షురూ
- జూన్ 25 నుంచి జులై 24 వరకు వెరిఫికేషన్ ప్రక్రియ
- ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు
- జులై 31న డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ విడుదల
- జులై 31-ఆగస్టు 30 మధ్య అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా



**హైదరాబాద్ :**

తెలంగాణలో వచ్చే నెల 15 నుంచి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రారంభమవుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ ‘ఎస్ఐఆర్’ ప్రక్రియకు సంబంధించిన వివరాలను శనివారం ఆయన మీడియాతో పంచుకున్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు అధికారులు, బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారని తెలిపారు.ఈ ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని సుదర్శన్ రెడ్డి వివరించారు. ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు అందుతాయన్నారు. అందులో ఒకటి నింపి తిరిగి బీఎల్‌వోలకు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. రెండో ఫామ్‌ను ఓటరు తమ వద్దే అక్నాలెడ్జ్‌మెంట్ కింద - మిగతా 2 లో

# సంపాదకీయం

## అస్పష్ట 'శిఖరాగ్రం'!

దశాబ్దకాలంగా ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక, ఇంధన రంగాల్లో పరస్పరం తలపడుతూ, వాటితోపాటే ఒకదానిపై మరొకటి అవిశ్వాసాన్ని దండిగా పెంచుకున్న రెండు అగ్ర రాజ్యాలు చర్చలకు సిద్ధపడ్డాయంటే ప్రపంచం చాలా ఆశిస్తుంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బుధవారం బీజింగ్ చేరుకున్నప్పుడు ఆయనకు లభించిన స్వాగత సత్కారాలు గమనించినా, శిఖరాగ్ర సమావేశం జరిగిన గురు, శుక్రవారాల్లో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌పై ఆయన కురిపించిన ప్రశంసలు చూసినా అంతా సవ్యంగా ముగిసిందని అనిపిస్తుంది. ట్రంప్‌తో వచ్చిన ప్రతినిధి బృందం సామాన్యమైనది కాదు. భిన్నరంగాల్లో ప్రపంచాన్నేలుతున్న దిగ్గజ సంస్థల చీఫ్‌లు 16 మంది ఆ బృందంలో ఉన్నారు. టెస్లా, స్పేస్ ఎక్స్‌ల సీఈఓ ఎలాన్ మస్క్, యాపిల్ చీఫ్ టిమ్ కుక్‌లతోపాటు ఎన్‌విడియా, క్వాల్‌కామ్, బ్లాక్‌రాక్, గోల్డ్‌మాన్ శాక్స్, బోయింగ్, మెటా సంస్థల సీఈఓలు వారిలో కొందరు. చైనాతో అద్భుతమైన ఒప్పందాలు కుదిరాయనీ, అవి ఇరు దేశాలకూ ఎంతో గొప్పవనీ ట్రంప్ ప్రకటించినా ఆ ఒప్పందాల వైనమేమిటో ఎవరికీ తెలియదు. బోయింగ్ సంస్థకు చెందిన 200 జెట్ విమానాలు వెంటనే, భవిష్యత్తులో మరో 750 కొనడానికి చైనా అంగీకరించిందనీ... అలాగే వందలకోట్ల డాలర్ల విలువైన సోయాబీన్స్ కొనుగోలు చేయడానికి కూడా ఒప్పుకున్నదనీ ట్రంప్ చివరిలో వివరించారు. కానీ అందుకు సంబంధించి ఎలాంటి ప్రకటనలూ రాలేదు. లిఖితపూర్వక ఒప్పందాలు కుదిరిన దాఖలా లేదు. ప్రాథమిక చర్చలవరకూ జరిగి ఉంటాయన్నది దౌత్యరంగ నిపుణుల అభిప్రాయం. ఇరు దేశాలమధ్యా సాగిన సుంకాల యుద్ధం సామాన్యమైనది కాదు. ట్రంప్ సుంకాలు ప్రకటించిన ప్పుడల్లా చైనా దీటుగా స్పందించి ప్రతీకార సుంకాలు విధిస్తూ పోయింది. అరుదైన ఖనిజాల ఎగుమతుల్ని చైనా నిలిపేయటంతో అమెరికా విలవిల్లా డింది. ఇక కృత్రిమ మేధ(ఏఐ) రంగంలో ఆధిపత్యం కోసం రెండూ హోరాహోరీ పోటీ పడుతున్నాయి. ఎన్‌విడియా అత్యాధునిక చిప్‌లు కావాలని చైనా కోరుతుండగా భద్రతా కారణాల రీత్యా కుదరదన్నది అమెరికా వాదన. బహుశా చైనా ఆశలు ఈడేరకపోవటంవల్ల... కొన్ని అంశాల్లో పట్టు సడలించటానికి అమెరికా నిరాకరించటంవల్ల ఒప్పందాలపై ప్రాథమిక చర్చలే సాగాయని అనుకోవాలి. కనీసం వచ్చే సెప్టెంబర్‌లో షీ అమెరికా పర్యటన నాటికైనా స్పష్టత వస్తే మంచిదే. ప్రపంచం మునుపటి తీరుగా లేదని మాత్రం ట్రంప్‌కు అర్థమై ఉంటుంది. ఎందుకంటే తైవాన్ విషయంలో తమకంటూ ఒక 'రెడ్‌లైన్' ఉన్నదని షీ జిన్‌పింగ్ నిర్మొహ మాటంగా చెప్పారని మీడియా అంటున్నది. అయితే తైవాన్‌పై గత వైఖరే కొనసాగుతుందని ట్రంప్‌తో వచ్చిన అమెరికా విదేశాంగమంత్రి మార్కో రుబియో చెప్పటం మినహా మరేదీ బయటకు రాలేదు. తమ సొంతమని చైనా చెబుతున్న తైవాన్‌ను స్వతంత్ర, స్వయంపాలిత, ప్రజాస్వామిక దేశంగా మనుగడ సాగించనీయాలన్నది అమెరికా వాదన. 1979 నుంచి దానితో సంబంధాలు నెరపుతున్నా అవన్నీ 'అనధికారమైనవి'. కానీ తైవాన్‌కు ఆయుధ విక్రయం జరపాలని ఇటీవల అమెరికా అనుకోవటాన్ని చైనా తీవ్రంగా పరిగణిస్తోంది. అందుకే ఈ 'రెడ్‌లైన్' హెచ్చరిక. ఇక ఇరాన్ యుద్ధం, హార్మూజ్ జలసంధివద్ద ఉద్రిక్తతలపైనా ఇరు దేశాలూ ఒకే అభిప్రాయంతో ఉన్నట్టు పైకి అంటున్నా వాటిపైనా స్పష్టత లేదు. ఈ పర్యటన తర్వాత హార్మూజ్ వద్ద సామరస్యత ఏర్పడు తుందేమో చూడాలి. దౌత్య పరిభాషలో మర్యాదపూర్వకమైన పదాలు చాలా ఉంటాయి. అందులో రెండు దేశాలమధ్యా కుదిరిందని చెబుతున్న విజన్ కొత్తది. 'నిర్మాణాత్మక వ్యూహాత్మక స్థిరత్వం' అనే ఈ విజన్ అర్థం 'పూర్తిగా స్నేహితులం కాలేకపోయినా, శత్రువులుగా మారి యుద్ధా నికి దిగొద్దు' అన్నదే. సారాంశంలో పూర్వపు సోవియెట్ అధినేత కృశ్చేవ్ బోధించిన 'శాంతియుత పోటీ' వంటిది. నిజానికి ట్రంప్ పర్యటన ఆంతర్యం ఇదే. తమతో సరి సమాన స్థాయికి ఎదిగిన చైనాతో ఇరాన్, తైవాన్ ల విషయంలో స్పర్థ రాకూడదని ఆయన కోరుకుంటున్నారు. ఆ పరిమితుల్లో చూస్తే ట్రంప్ పర్యటన విజయవంతమైందను కోవాలి. కానీ ట్రంప్ ఏలుబడిలో అమెరికా ఏ మేరకు ఒదిగి ఉంటుంది... చైనా ఏ స్థాయి వరకూ తగ్గివున్నట్టు కనబడుతుందన్నది రానున్న కాలమే చెబుతుంది.

# రాష్ట్రవ్యాప్తంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'

**మొదటిపేజీ తరువాయి -** చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించి, రాష్ట్రాన్ని చెత్త రహితంగా మార్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రజల అభిమానాన్ని చూస్తుంటే ఎంత కష్టపడినా తక్కువేననిపిస్తోందని చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "నా మనసుకు దగ్గరైన నాలుగు కార్యక్రమాలు ఉన్నాయి. మొదటిది రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర. రెండోది నెల మొదటి తారీఖున పేదలకు పింఛన్లు అందించి వారి బాగోగులు తెలుసుకోవడం. మూడోది జనాభా నియంత్రణ పేరుతో గతంలో జరిగిన పొరపాటును సరిదిద్ది, పిల్లల్ని సంపదగా భావించడం. అందుకే మూడో బిడ్డకు రూ.30,000, నాలుగో బిడ్డకు రూ.40,000 అందిస్తున్నాం. నాలుగోది, గొడ్డలి పార్టీ నాశనం చేసిన భూ రికార్డులను బ్లాక్‌చైన్ టెక్నాలజీతో ప్రక్షాళన చేసి, 2027 మార్చి నాటికి భూతగాదాలు లేని రాష్ట్రంగా మార్చడం" అని తన లక్ష్యాలను వివరించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం 17వ సారి నిర్వహిస్తున్నామని, దీని ద్వారా రాష్ట్రంలో మార్పు కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. "స్వచ్ఛత అంటే రోడ్లు, ఇళ్లు శుభ్రంగా ఉండటమే కాదు, మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలి. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పేరుకుపోయిన 86 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్‌ను క్లియర్ చేయడానికి 23 నెలలు పట్టింది. జూన్ నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చేసే బాధ్యత మాది" అని హామీ ఇచ్చారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు, వ్యర్థాల సేకరణకు 'స్వచ్ఛ రథం', పాఠశాలల్లో 'నెట్ జీరో' విధానం వంటి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల పాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. "ఒకప్పుడు దేశంలో ఏ నగరానికి వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉండేది. ఈ పరిస్థితి మారాలి. ఉత్తరాంధ్ర నుంచి వలసలు పోవడం కాదు, ఉత్తరాంధ్రకే వలసలు రావాలి. ఇదే నా సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, మూలపేట పోర్ట్, డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలతో ఉత్తరాంధ్ర దశ, దిశ మారుతోందన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులైన మధ్యవలస స్టేజ్-2, హీరమండలం ఎత్తిపోతల, వంశధార, జంఝావతి ప్రాజెక్టులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేస్తామని క్యాలెండర్ ప్రకటించారు. 60 ఏళ్ల కల అయిన నేరడి బ్యారేజ్‌ను ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీలుగా నిలిచి అవార్డులు సాధించిన అధికారులను, ప్రజాప్రతినిధులను చంద్రబాబు వేదికపై నుంచి అభినందించారు. దేశంలోనే 8 అవార్డులు సాధించి పంచాయతీరాజ్ శాఖ నంబర్ వన్‌గా నిలిచిందని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే రమణమూర్తి విజ్ఞప్తి మేరకు, నరసన్నపేటలోని రాజుల చెరువు ఆధునికీకరణ, ఓల్డ్ ఎన్హెచ్ రోడ్డు విస్తరణ, శ్రీముఖలింగం ఆలయ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించడం వంటి పలు అభివృద్ధి పనులకు అక్కడికక్కడే ఆమోదం తెలిపారు. ఎర్రన్నాయుడు పార్క్ కేసును పరిష్కరించే బాధ్యతను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు అప్పగించారు. తన ప్రసంగంలో భాగంగా ముఖ్యమంత్రి, శ్రీకాకుళం జిల్లా అధికారుల పనితీరుపై డేటాతో సహా సమీక్ష నిర్వహించారు. "50 ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి రాష్ట్ర సగటు 72.96% ఉండగా, శ్రీకాకుళం జిల్లాలో 75.2% ఉండటం అభినందనీయం" అని కలెక్టర్‌ను, అధికార యంత్రాంగాన్ని ప్రశంసించారు. రీ-సర్వే, తాగునీరు, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ వంటి విభాగాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన వారిని అభినందిస్తూనే, ఆర్టీసీ బస్ సర్వీసులు, గంజాయి నియంత్రణ, సీఎం రిలీఫ్ ఫండ్ అమలులో వెనుకబడిన శాఖల అధికారులను హెచ్చరించారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గత ప్రభుత్వ పాలనను 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణిస్తూ చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "అధికారం అంటే విధ్వంసం కాదు, ప్రజల జీవితాలను మార్చే అవకాశం. గత ఐదేళ్ల ప్రభుత్వ టెర్రరిజం, కబ్జాలు, అరాచకాలతో ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడింది. బాబాయ్‌ని గొడ్డలితో చంపి, ఆ నింద నాపై వేసి ఎన్నికల్లో గెలిచారు. అలాంటి వారి కొత్త నాటకాలతో మళ్లీ వస్తారు, జాగ్రత్తగా ఉండాలి" అని ప్రజలను హెచ్చరించారు. విధ్వంసానికి, అభివృద్ధికి మధ్య ఉన్న తేడాను గమనించి, రాష్ట్ర భవిష్యత్తు కోసం అభివృద్ధికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## కూటమి పాలనలో అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయి



**మొదటిపేజీ తరువాయి -** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. పాలనలో కేవలం అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.75 శాతంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారని, ఒకవేళ అదే నిజమైతే ప్రభుత్వ ఆదాయ వృద్ధి రేటు ఎందుకు 3.22 శాతానికి పడిపోయిందని జగన్ ప్రశ్నించారు. రాష్ట్రం నిజంగానే అభివృద్ధి చెందితే, దానికి అనుగుణంగా ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ కూడా పెరగాలి కదా అని ఆయన నిలదీశారు. వైసీపీ పాలనలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల ద్వారా రాష్ట్రానికి రూ. 85,922.23 కోట్ల ఆదాయం వచ్చిందని జగన్ గుర్తుచేశారు. గడిచిన రెండేళ్లలో సాధారణంగా ఉండాల్సిన 8 శాతం వృద్ధి రేటును పరిగణనలోకి తీసుకున్నా, 2025-26 నాటికి ఈ పన్నుల ఆదాయం రూ. 1,00,219.69 కోట్లకు చేరాల్సి ఉందన్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో వాస్తవంగా వచ్చింది కేవలం రూ. 86,552.68 కోట్లు మాత్రమేనని చెప్పారు. ఈ లెక్కల ప్రకారం అంచనాల కంటే దాదాపు రూ. 13,667 కోట్ల మేర రాష్ట్ర ఆదాయం తగ్గిపోవడాన్ని చంద్రబాబు ప్రభుత్వం 'సంపద సృష్టి' అని ఎలా పిలుస్తుందని జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్‌కు రూ.10 పెరిగే అవకాశం!



**మొదటిపేజీ తరువాయి -** భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్ పైన రూ.10 వరకు పెరిగే అవకాశముందని ఎంకే గ్లోబల్ విశ్లేషకులు పేర్కొన్నారు. అయితే ఈ పెంపు ఒకేసారి లేదా దశలవారీగా ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. లీటర్ పెట్రోల్, డీజిల్‌పై సగటున రూ.3 పెంచుతూ శుక్రవారం భారత చమురు రంగ కంపెనీలు నిర్ణయించాయి. సమీప భవిష్యత్తులో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తత కారణంగా రాబోయే రోజుల్లో అంతర్జాతీయంగా ఇంధన ధరలు భారీగా పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో చమురు కంపెనీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక నష్టాల నుంచి బయటపడేందుకు రూ.3 పెంచాయని, కానీ ఈ పెంపు చాలదని ఎంకే గ్లోబల్ విశ్లేషకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రెండు మూడు వారాల్లో దశలవారీగా పెరుగుదల ఉండవచ్చని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో ధరల పెరుగుదలను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం వసూలును దాదాపు నిలిపివేసింది. ప్రభుత్వరంగ చమురు కంపెనీలు కూడా లాభాలను వదులుకుని అధిక వ్యయాన్ని భరించాయి. ఇలాంటి పరిస్థితుల్లో కంపెనీలు ఇంధన ధరలు పెంచుతున్నాయి. నిన్న పెరిగిన స్వల్ప పెరుగుదల కూడా కంపెనీల రోజువారీ నష్టాలను కొంతమేర తగ్గించిందే తప్ప తొలగించలేదు.

## రాయల్ ఎన్ ఫీల్డ్ బండెక్కిన చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి -** వివరాల్లోకి వెళితే, ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన 'హెల్మెట్ బ్యాంక్'ను సందర్శించారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పోలీసులను అభినందించారు. అనంతరం స్వయంగా హెల్మెట్ పెట్టుకుని బైక్‌పై కూర్చుని యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర అధికారులు ఉన్నారు. అంతకుముందు, ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలోని 'స్వర ఆర్ట్ గ్యాలరీ' స్టాల్‌లో గిరిజనులు రూపొందించిన ఓవర్‌కోట్‌ను కొనుగోలు చేసి అక్కడే ధరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యమంత్రి ఇలా బైక్‌పై కనిపించడం స్థానికంగా ఆసక్తిని రేకెత్తించగా, ఈ వీడియోపై నెటిజన్లు సరదాగా స్పందిస్తున్నారు.

## విదేశాల్లో ఉన్నా సొంత దేశంలో ఉత్సవానికి హాజరైనట్టుగా ఉంది

**మొదటిపేజీ తరువాయి -** భారతీయులు తమ కుటుంబ విలువలను, సాంప్రదాయాలను ఎప్పటికీ వదులుకోలేదని కొనియా డారు. ప్రపంచంలో ఎన్నో సంస్కృతులు కాలగర్భంలో కలిసిపోయినప్పటికీ, భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ ప్రవాసుల హృదయాల్లో బలంగా సజీవంగా ఉందనడానికి ఈ సభే నిదర్శనమన్నారు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడి దేశంలో దశాబ్దాల తర్వాత ఒక సంపూర్ణ మెజారిటీ కలిగిన స్థిరమైన ప్రభుత్వం ఏర్పడిందని ప్రధాని గుర్తుచేశారు. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయులు తనపై ఉంచిన నమ్మకమే దేశాభివృద్ధి కోసం తనను ఆగనివ్వకుండా, అలసిపోనివ్వకుండా ముందుకు నడిపిస్తోందని మోదీ ఎమోషనల్ అయ్యారు.

## నా వ్యాఖ్యలను వక్రీకరించారు

**మొదటిపేజీ తరువాయి -** తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. నిన్న ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడియాలోని ఒక వర్గం వక్రీకరించిన తీరును చదివి తాను ఆవేదన చెందానని పేర్కొన్నారు. మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారమని అన్నారు. మన దేశ యువతను చూసి ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. తన పట్ల వారికి గౌరవ మర్యాదలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. యువతను దేశాభివృద్ధికి మూలస్తంభాలుగానే చూస్తానని సూర్యకాంత్ తెలిపారు.

## బండి భగీరథ్ కేసులో మేడ్చల్ కోర్టుకు హాజరైన బాధితురాలు

**మొదటిపేజీ తరువాయి -** ప్రవర్తించాడని తల్లి ఇప్పటికే ఆరోపణలు చేశారు. అతని కారణంగా తన కూతురు చాలా రోజులుగా మానసిక వేదనకు గురైందని అన్నారు. ఈ వ్యవహారంలో ప్రస్తుతం సిట్ దర్యాప్తు కొనసాగుతోందని, నిజానిజాలు తప్పకుండా బయటకు వస్తాయని ఆమె అన్నారు. తమ వద్ద వాట్సాప్ చాటింగ్‌లు, మెసేజ్‌లు, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఆధారాలు కూడా ఉన్నాయని తెలిపారు.

## 25 ఏళ్ల తర్వాత తెలంగాణలో 'ఎస్ఐఆర్'



**మొదటిపేజీ తరువాయి -** ఉంచుకోవచ్చని వివరించారు. ఆన్‌లైన్‌లో ఓటర్ల నమోదు కోసం జశీ-వతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ ఎన్యుమరేషన్ ఫామ్‌ల ఆధారంగా జులై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తామని వెల్లడించారు. దీన్ని రాజకీయ పార్టీలకు అందిస్తామన్నారు. అలాగే వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ డ్రాఫ్ట్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్లు తమ అభ్యంతరాలను తెలియజేయొచ్చని సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చిన ఫిర్యాదులన్నింటినీ పరిశీలించిన తర్వాత అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని వెల్లడించారు. తెలంగాణలో దాదాపు 25 ఏళ్ల క్రితం ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియ జరిగిందని గుర్తుచేశారు.

# భోజ్‌శాల తీర్పు బాబ్రీ మసీదు తీర్పులాంటిదే



**మొదటిపేజీ తరువాయి -** మధ్యప్రదేశ్‌లోని భోజ్‌శాల-కమల్ మౌలా మసీదు సముదాయాన్ని ఆలయంగా ప్రకటిస్తూ ఆ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు బాబ్రీ మసీదు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పోలి ఉందని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఈ తీర్పు పూర్తిగా తప్పులతో కూడుకున్నదని, అనేక ప్రాథమిక వాస్తవాలను న్యాయస్థానం విస్మరించిందని ఆయన ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఒవైసీ మాట్లాడారు. బాబ్రీ మసీదు కేసులో మాదిరిగానే 'ఆస్థ' (నమ్మకం) ఆధారంగానే ఈ తీర్పు కూడా వెలువడిందని ఆయన విమర్శించారు. "బాబ్రీ మసీదు కేసులో ముస్లింల ఆధీనంలో స్థలం లేదని కోర్టు చెప్పింది. కానీ భోజ్‌శాల విషయంలో మాత్రం శుక్రవారం వరకు ముస్లింల ఆధీనంలోనే ఉంది. అక్కడ ముస్లింలు 700 ఏళ్లుగా నమాజ్ చేస్తున్నారు" అని ఆయన గుర్తుచేశారు. బాబ్రీ మసీదు తీర్పు వెలువడినప్పుడే తాను ఒక విషయం చెప్పానని, 'ఆస్థ' ఆధారంగా ఇచ్చే తీర్పులు ఇలాంటి మరిన్ని వివాదాలకు తలుపులు తెరుస్తాయని హెచ్చరించానని ఒవైసీ అన్నారు. రెండు కేసుల్లో ఇచ్చిన ఊరట కూడా ఒకే విధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ తీర్పు రాజ్యాంగ విలువలకు అనుగుణంగా లేదని, ఒక మతం హక్కులను హరిస్తూ మరో మతానికి అనుకూలంగా తీర్పులివ్వడం ఆందోళన కరమని వ్యాఖ్యానించారు. చారిత్రక ఆధారాలను విస్మరిం చారని ఆరోపిస్తూ "1935 నాటి ధార్ స్టేట్ గెజిట్, 1985 నాటి వక్ఫ్ రిజిస్ట్రేషన్, ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టం-1991 వంటి కీలక అంశాలను కోర్టు పట్టించుకోలేదు. ఈ వాస్తవాలన్నింటినీ సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుని న్యాయం చేస్తుందని ఆశిస్తున్నాను" అని ఒవైసీ తెలిపారు. 1951లోనే ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) ఇది మసీదు అని, ఇక్కడ కేవలం ముస్లింలు మాత్రమే నమాజ్ చేసుకోవాలని, ఇతర మతాల ప్రార్థనలకు అనుమతి లేదని ఉత్తర్వులు ఇచ్చిందని ఆయన వివరించారు. అసలు అది ఆలయం కాదని, రాజా భోజ్ సంస్కృత విద్యను ప్రోత్సహించిన ఒక 'గురుకులం' అని శాసనాలు చెబుతున్నాయని ఒవైసీ పేర్కొన్నారు. "ప్రజాస్వామ్య దేవాలయం అని మనం పార్లమెంట్‌ను పిలుస్తాం. అంతమాత్రాన అది పూజలు చేసే స్థలం కాదు. అలాగే అదీ ఒక గురుకులం మాత్రమే" అని ఆయన పోల్చారు. ఈ కేసులో పిటిషనర్లతో నరేంద్ర మోదీ ప్రభుత్వం, ఏఎస్ఐ కుమ్మక్కయ్యాయని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 12లను ఉల్లంఘించడమేనని ఒవైసీ తీవ్ర ఆరోపణలు చేశారు. 1995లో ధార్‌లోని కొందరు ముస్లిం పెద్దలు మసీదులో మంగళవారం, బసంత్ పంచమి రోజుల్లో పూజలకు అనుమతిస్తూ ఒప్పందం చేసుకోవడం చారిత్రక తప్పిదమని ఆయన అభిప్రాయపడ్డారు.

# మొత్తం మహిళా లోకాన్నే అవమానిస్తున్నారు




**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 నాటికి తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సంక్షేమంపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తప్పుబడుతూ తీవ్ర విమర్శలు గుప్పించారు. జూన్ 2న జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకల వేదికగానే తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, అలాగే అమరవీరుల కుటుంబాలకు సమరయోధుల పెన్షన్లు అందించే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రభుత్వం వేసిన ప్రత్యేక కమిటీలో ఒక్క మహిళకు కూడా చోటు కల్పించకపోవడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఉద్యమంలో క్రియాశీలంగా పోరాడిన సమస్త మహిళా లోకాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. కేవలం కమిటీలతో కాలయాపన చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటేనని, ఒకవేళ జూన్ 2 లోపు ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టకపోతే ఉద్యమకారుల సంఘాలతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారిని గౌరవించేందుకు సూచనలు చేసేలా రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే జీఓ నంబర్ - 679 ద్వారా ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి కె.కేశవరావు ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, రాములు నాయక్, శోభన్ రెడ్డి కమిటీ సభ్యులుగా ఉన్నారు.

# నీట్ పేపర్ లీక్ కేసు బయాలజీ లెక్చరర్ అరెస్ట్




ప్రత్యేక కోచింగ్ పేరుతో విద్యార్థులకు ప్రశ్నలు చెప్పినట్టు వెల్లడి

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్- యూజీ ప్రశ్నాపత్రం లీక్ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ మరో కీలక నిందితురాలిని అరెస్టు చేసింది. మహారాష్ట్రలోని పుణెకు చెందిన సీనియర్ బయాలజీ లెక్చరర్ మనీశా గురునాథ్ మందరేను దిల్లీలో సుదీర్ఘంగా విచారించిన అనంతరం అదుపులోకి తీసుకుంది. ఆమె నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఏర్పాటు చేసిన నీట్ ప్రశ్నాపత్ర రూపకల్పన కమిటీలో సభ్యురాలిగా పనిచేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కారణంగా బోటనీ, జువాలజీ ప్రశ్నాపత్రాలకు ఆమెకు పూర్తి స్థాయి యాక్సెస్ ఉన్నట్లు సీబీఐ గుర్తించింది. సీబీఐ దర్యాప్తు ప్రకారం, మనీశా మందరే నీట్ పరీక్షకు ముందే కొంతమంది అభ్యర్థులను సంప్రదించి ప్రత్యేక కోచింగ్ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రక్రియలో ఇప్పటికే అరెస్టైన మరో నిందితురాలు మనీశా వాఘ్మారే సహకరించినట్లు అధికారులు చెబుతున్నారు. గత ఏప్రిల్ నెలలో పుణెలోని తన నివాసంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి ఎంపిక చేసిన విద్యార్థులకు ప్రశ్నలు, సమాధానాలు చెప్పినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఆ సమయంలో విద్యార్థులు ఆమె చెప్పిన ప్రశ్నలను నోట్‌బుక్‌లలో రాసుకున్నారని అధికారులు తెలిపారు. మే 3న జరిగిన నీట్-యూజీ పరీక్షలో అదే ప్రశ్నలు రావడంతో పేపర్ లీక్ వ్యవహారం బయటపడిందని పేర్కొన్నారు. ఈ కోచింగ్ తరగతులకు హాజరైన విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు సీబీఐ అనుమానిస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టైన కెమిస్ట్రీ నిపుణుడు ప్రొఫెసర్ పీవీ కులకర్ణి విచారణలో బయటపడిన వివరాల ఆధారంగానే మనీశా మందరే అరెస్టు జరిగినట్లు సమాచారం. లాతూర్‌కు చెందిన కులకర్ణి కూడా గతంలో ఎన్నో సంవత్సరాలుగా నీట్ ప్రశ్నాపత్రాల రూపకల్పనకు సంబంధించిన కమిటీల్లో పనిచేసినట్లు సీబీఐ వెల్లడించింది. ఆయన తనకు ఉన్న గోప్య సమాచారం దుర్వినియోగం చేసి విద్యార్థులకు ముందుగానే ప్రశ్నలు చెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీబీఐ ప్రకారం, కులకర్ణి కూడా ఏప్రిల్ చివరి వారంలో తన ఇంట్లో ప్రత్యేక కోచింగ్ తరగతులు నిర్వహించి ప్రశ్నలు, ఆప్షన్లు, సమాధానాలను విద్యార్థులకు చెప్పినట్లు గుర్తించారు. ఈ తరగతులకు హాజరయ్యేందుకు విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు రాసుకున్న ప్రశ్నలు మే 3న నిర్వహించిన అసలు పరీక్షలో యథాతథంగా రావడంతో వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీసింది. నీట్- యూజీ పరీక్ష మే 3న దేశవ్యాప్తంగా జరిగింది. దేశంలోని 551 నగరాలతో పాటు విదేశాల్లోని 14 కేంద్రాల్లో పరీక్ష జరిగింది. దాదాపు 23 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు నమోదు చేసుకున్నారు. అయితే పరీక్ష అనంతరం పేపర్ లీక్‌పై ఆరోపణలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఎన్‌టీఏ వెల్లడించిన వివరాల ప్రకారం, మే 7 సాయంత్రం తమకు అక్రమాలపై సమాచారం అందింది. వెంటనే మరుసటి రోజు ఆ వివరాలను కేంద్ర దర్యాప్తు సంస్థలకు పంపినట్లు తెలిపింది. అనంతరం సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించింది. దర్యాప్తులో భాగంగా పుణె, లాతూర్, దిల్లీ సహా పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించిన సీబీఐ, పేపర్ లీక్‌కు సంబంధించి ఇప్పటివరకు తొమ్మిది మందిని అరెస్టు చేసింది. ఈ వ్యవహారంలో ఇంకా మరికొందరి పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో దర్యాప్తును మరింత విస్తరించినట్లు అధికారులు చెబుతున్నారు. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మక వైద్య ప్రవేశ పరీక్షగా భావించే నీట్‌లో ఇలాంటి అక్రమాలు బయటపడటం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పరీక్షల పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందని సీబీఐ వర్గాలు సూచిస్తున్నాయి.

# అదుపుతప్పిన కారు గాయాలతో బయటపడ్డ స్వాములు

## - రెండు పల్టీలు కొట్టిన కారు పెను ప్రమాదం తప్పి స్వాములు సురక్షితం





**గోకవరం,మే16.అక్షర టైమ్స్:**-భద్రా చలం దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణం అవుతున్న ఆంజనేయస్వామి వారి భక్త స్వాములు కారులో వస్తుండగా తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కృష్ణుని పాలెం పంచాయితీ రామన్నపాలెం గ్రామ శివారున ఒకసారిగా కారు అదుపుతప్పడంతో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో కారు రెండు సార్లు పల్టీలు కొట్టడంతో కారులో ఐదుగురు స్వాములకు తీవ్ర గాయాలయ్యాయి హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు కారులో చిక్కుకుపోయిన స్వాములను బయటకు తీసి వెంటనే 108 కు సమాచారం అందించి గోకవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు .ఆంజనేయస్వామి మాల ధరించిన భక్తులు జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి గ్రామానికి చెందినవారు ఎటువంటి ప్రాణాయాప పరిస్థితి లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు వెంటనే గోకవరం పోలీసులకు సమాచారం అందించిన వెంటనే చేరుకున్న పోలీసులు ప్రమాద గల కారణాలను విచారిస్తున్నారు..ఈ ప్రమాదంలో స్వాములు భావోద్వేగానికి గురయ్యారు రంపచోడవరం లో కొలువైన వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోకుండా రావడంతోనే ఈ ప్రమాదమని జరిగిందని స్వాములు చెప్పుకుంటున్నారు.


www.akshratimes.com



తెలుగు దినపత్రిక

అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి, కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా


# ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్





**కాకినాడ,మే16.అక్షర టైమ్స్:**-కాకినాడ ఆనంద భారతీ గ్రౌండ్స్ లో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ.ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని, ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కాకినాడ నగరంలోని ఆనందభారతి గ్రౌండ్‌లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం" అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, కాకినాడ సిటీ శాసనసభ్యులు కొండబాబు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం; కర్రి పద్మశ్రీ, తదితరులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత జిల్లా కలెక్టర్.. అందరిచేత స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం "ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం" అనే నినాదాలతో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కాకినాడ పట్టణ వాసులకు పర్యావరణ సహిత జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాకినాడ నగర పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఈ నెలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తి నిషేధం అనే ఇతివృత్తంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్లాస్టిక్‌ను ఎక్కువగా వాడే సాధారణ ప్రజలు ఇందులో బాధ్యతగా పాలుపంచుకోకపోతే నిషేధం విజయవంతం కాదన్నారు. నిత్యజీవితంలో ప్లాస్టిక్ కవర్లకు బదులుగా, మార్కెట్‌కు వెళ్లేటప్పుడు పూర్వం లాగే ప్రతి ఒక్కరూ గోనె సంచి లేదా బట్ట సంచిని వెంట తీసుకువెళ్లే అలవాటును తిరిగి ప్రారంభించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మనం నిర్లక్ష్యంగా బయట పారేసే ప్లాస్టిక్ కవర్లు డ్రైనేజీల ద్వారా సముద్రంలోకి చేరి, అక్కడ 'మైక్రో ప్లాస్టిక్'గా మారి చేపల ద్వారా తిరిగి మన శరీరాల్లోకే చేరుతున్నాయని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్లాస్టిక్ కాలుష్యం వల్ల ఈ రోజుల్లో అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పాటు, చివరకు క్యాన్సర్ లాంటి ప్రాణాంతక రోగాలు వస్తున్నాయని శాస్త్రీయ పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ మహమ్మారిని అరికట్టే మార్పు మన ఇంటి నుంచే మొదలుకావాలని, కార్పొరేషన్ పరిధిలోని ప్రతీ కుటుంబం ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించడానికి సంకల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ బృహత్తర కార్యక్రమానికి కార్పొరేషన్ సిబ్బంది పూర్తి సహకారం అందిస్తారని తెలుపుతూ... ప్లాస్టిక్ నిషేధానికి మద్దతు ఇస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి, స్థానిక ప్రజాప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో చేపట్టిన జన్మభూమి, క్లీన్ అండ్ గ్రీన్ వంటి కార్యక్రమాల ద్వారా పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుతం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన, పచ్చదనంతో నిండిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ఎన్నో సంవత్సరాలుగా ప్రచారం కొనసాగుతున్నప్పటికీ ప్రజల భాగస్వామ్యంతోనే పూర్తి ఫలితాలు సాధ్యమవుతాయని ఎమ్మెల్యే కొండబాబు అన్నారు. శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను సమాజం నుండి పారద్రోలడం కేవలం చట్టాలు, నిబంధనల ద్వారా సాధ్యం కాదని, ప్రజా చైతన్యం, స్వీయ నియంత్రణతోనే ప్లాస్టిక్ రహిత సమాజం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్లాస్టిక్ నివారణపై జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తీసుకున్న నిర్ణయాలు ఎంతో అభినందనీయమన్నారు. మైక్రో ప్లాస్టిక్ శరీరంలోకి చేరడం వల్ల క్యాన్సర్ లాంటి ప్రాణాంతక రోగాలు ఏ విధంగా వస్తున్నాయో జిల్లా కలెక్టర్ చాలా స్పష్టంగా వివరించారని పేర్కొన్నారు. మార్కెట్‌లో ఐదు రూపాయలు ఇచ్చి ప్లాస్టిక్ కవర్లు కొనే పరిస్థితి మారి, పూర్వ కాలంలో లాగా ప్రతి ఒక్కరూ ఇంట్లోనే గుడ్డ సంచీలను తయారు చేసుకుని, షాపులకు వెళ్లేటప్పుడు వాటినే ఉపయోగించే రోజులు మళ్లీ రావాలని ఆయన పిలుపునిచ్చారు. పారిశుధ్య కార్మికులు ప్రతిరోజు ఉదయాన్నే వచ్చి సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్తను ప్రజలు ఇళ్ల వద్దే వేరు చేసి ఇవ్వగలిగితే ప్లాస్టిక్ రీసైక్లింగ్‌కు సులభమవుతుందని ఎమ్మెల్సీ తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని మూలాల్లోనే అరికట్టేందుకు మున్సిపల్ అధికారులు హోల్‌సేల్ డీలర్లు, విక్రయించే షాపులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఉత్పత్తి మరియు సరఫరా దశలోనే దీనిని నివారించాలని సూచించారు. కార్పొరేషన్ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, ఎస్ ఈ పి వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా.పృధ్వి చరణ్, ఈఈ లు కనకారావు, అర్జున్ శానిటేషన్ సూపర్వైజర్లు నాయుడు, రాంబాబు, కార్పొరేషన్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు డేటా చోరీ చేస్తున్నారు

## - యునైటెడ్ ప్రైవేట్ విద్యా సంస్థల సమాఖ్య (UPEIF ) లీగల్ అడ్వైజర్ మతుకుమిల్లి శ్రీవిజయ్




**కాకినాడ,మే16.అక్షర టైమ్స్:**-మంత్రి మెప్పు కోసం విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్స్ డేటా చోరీ చేస్తున్నారని యునైటెడ్ ప్రైవేట్ విద్యా సంస్థల సమాఖ్య (ఖూజు×ఖీ ) లీగల్ అడ్వైజర్ మతుకుమిల్లి శ్రీవిజయ్ ఆరోపించారు.శనివారం ఆయన కాకినాడలో ప్రైవేట్ స్కూల్స్ ప్రతినిధులతో కలిసి మీడియాతో మాట్లాడారు. టెన్త్ క్లాస్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్ చేయించి ప్రభుత్వ పాఠశాలల ఘనతగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. డేటా చోరీపై కోర్టుకు వెళ్తామని మతుకుమిల్లి శ్రీవిజయ్ స్పష్టం చేశారు.

# కాకినాడ 'మెడికవర్ 'లో అరుదైన శస్త్రచికిత్స

## - హైదరాబాద్, బెంగళూరు,చెన్నై తరహాలో వైద్యం




**కాకినాడ,మే16.అక్షర టైమ్స్:**-కాకినాడ మెడి కవర్ ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం చేశారు. తలలోని రక్త నాళాలకు రక్తం గడ్డకట్టి ఉన్న వైద్యాన్ని తలకు ఎటువంటి గాయం చేయకుండా ఈ శస్త్ర చికిత్సను విజయవంతంగా వారు నిర్వహించారు. ఈ చికిత్సకు సంబంధించిన వివరాలను మెడికల్ ఆసుపత్రి సెంటర్ హెడ్ ఎన్ అంజిబాబు శనివారం ఆసుపత్రిలో విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల తిరగడం, బాధించడం ఎక్కువగా రావడంతో ఒకరు (పేరు గోప్యంగా ఉంచమని కోరారు) ఆసుపత్రికి వచ్చారన్నారు. దీనికి సంబంధించి ఆసుపత్రి న్యూరో విభాగానికి చెందిన వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించి (ఎండో వ్యాస్కులర్ సర్జరీ) శస్త్ర చికిత్స చేయాలని వారితో చెప్పారన్నారు. ఆ తర్వాత వారు బెంగుళూరు ఆస్పత్రులకు వెళ్లి వైద్యం పొందగా వారు కూడా తాము చెప్పిన పద్ధతిలోనే శస్త్ర చికిత్స చేయాలని చెప్పడంతో తిరిగి మెడి కవర్ ఆసుపత్రికి తీసుకు వచ్చారన్నారు. రోగికి అన్ని సిద్ధం చేసి (తొడ నుండి తలకు వైరు ద్వారా) ఇంటర్వెన్షివ్ రేడియాలజీ అనే పద్ధతిలో వైద్యం చేసినట్లు చెప్పారు. రోగి ఆరోగ్యంగా ఉన్నారని బిపి, గుండె పనితీరు బాగున్నట్లు అంజిబాబు చెప్పారు. ఈ తరహా వైద్యం హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై వంటి సిటీలలో ఉండేదని ప్రస్తుతం ఆ తరహా వైద్యం మెడి కవర్ ఆసుపత్రిలో అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో వైద్యులు లింగోలు చందు, కృష్ణ భాస్కర్, శ్రవణ్, అజయ్ రాకేష్, అరవింద్, రత్న మౌనిక, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణలో విజయం

## - అక్రమ నిర్మాణాల కూల్చివేత



**చర్లపల్లి,మే16. అక్షర టైమ్స్:**- మేడ్చల్ జిల్లా చర్లపల్లి పరిధిలో ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం సాగిన పోరాటం ఫలించింది. చిన్న చర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ సర్వే నంబర్ 30కు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములు, నాలాలపై వెలిసిన అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. కాంగ్రెస్ నాయకుడు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ గత ఏడాది కాలంగా ఈ అంశంపై నిరంతరం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో రెవెన్యూ యంత్రాంగం స్పందించింది. కాప్రా రెవెన్యూ అధికారులు పోలీసు బందోబస్తుతో కలిసి భారీ యంత్రాల సహాయంతో అక్రమ నిర్మాణాల తొలగింపు చేపట్టారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని ప్రేమ్ కుమార్ గౌడ్ పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులు, రెవెన్యూ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఈ అంశాన్ని తెలియజేస్తూ చర్యలు తీసుకోవాలని కోరారు.స్థానికంగా ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురైనప్పటికీ వెనక్కి తగ్గకుండా ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగించినట్లు ప్రేమ్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వ నాలాలు, భూములపై అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు కొనసాగించాలని ఆయన అధికారులను కోరారు.ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు అధికారులు తీసుకున్న చర్యలను స్థానిక ప్రజలు స్వాగతించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు సహకరించిన జిల్లా ఉన్నతాధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బందికి ప్రేమ్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం - కంటి పరీక్షల శిబిరం






**కాప్రా,మే16.అక్షర టైమ్స్:**-కమలానగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సేవాదళ్ సంయుక్తంగా శనివారం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మీర్పేట్‌లోని ఎంఎస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ వైద్య బృందం సహకారం అందించింది. ఈ వైద్య శిబిరాన్ని డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇన్నా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సేవాదళ్ అధ్యక్షురాలు టి. హేమలత మాట్లాడుతూ, "సర్వేంద్రియానాం నయనం ప్రధానం" అని పేర్కొంటూ కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమన్నారు. భారీ సంఖ్యలో సీనియర్ సిటిజన్స్ ఈ శిబిరాన్ని వినియోగించుకుని కంటి పరీక్షలు చేయించుకున్నారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇన్నా రెడ్డి మాట్లాడుతూ, గతంలో హేమలత ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు ఎంతో మందికి ఉపయోగపడ్డాయని కొనియాడారు. అదే విధంగా సీనియర్ సిటిజన్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కాలనీలో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీ ఎలెక్ట్ లయన్ కల్లెం కృష్ణారెడ్డి, ఎఫ్‌వీడీజీ ఎలెక్ట్ లయన్ సురేష్ కుమార్ మంద, ఎస్‌వీడీజీ ఎలెక్ట్ లయన్ శేఖర్ రెడ్డి, డీసీటీ లయన్ కిరణ్ కుమార్, జెడ్సీ లయన్ కృష్ణవేణి, లయన్ కె. శ్రీనివాస్ రెడ్డి, లయన్ నాగన్న, లయన్ మాణిక్య రెడ్డి, లయన్ సి. ఫణిభూషణ్, లయన్ టి. నాగేంద్ర ప్రసాద్, లయన్ రమేష్ యాదవ్, లయన్ వాణి, లయన్ కవిత, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు సిఎన్ రావు, కార్యదర్శి జివి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మతాలకు సమాన గౌరవం

## - రాంపల్లిలో ప్రార్థనా స్థలాల కోసం వినతి



**నాగారం,మే16.అక్షర టైమ్స్:**- మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా పరిధిలోని రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో దేవాలయం, మసీదు, చర్చ్‌తో పాటు సేవాలాల్ దేవాలయ స్థలాల అనుమతులకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. ఈ మేరకు ఆర్‌ఆర్‌ఆర్‌టీఆర్‌వీ వెల్ఫేర్ ఫౌండేషన్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి వినతి పత్రం సమర్పించారు.కాలనీలో అన్ని మతాల ప్రజలకు ప్రార్థనా స్థలాల అవసరాన్ని వివరించిన ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు నిర్వాహకులు తెలిపారు. సమస్యపై వెంటనే స్థల పరిశీలన నిర్వహించి తగిన అనుమతుల కోసం విషయాన్ని కీసర తహసీల్దార్ కార్యాలయానికి పంపినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ దేవాలయ కమిటీ చైర్మన్ వెంకట్, ప్రధాన కార్యదర్శి కంపల్లి రవి, కమిటీ సభ్యులు తోట మోహన్, లక్ష్మణ్ యాదవ్, 23వ బ్లాక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కాలనీలో అన్ని మతాలకు చెందిన ప్రజలకు అవసరమైన ప్రార్థనా స్థలాల ఏర్పాటుకు త్వరలోనే అనుమతులు లభిస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# డెంగ్యూకు చెక్ - పరిశుభ్రతపై ప్రజలకు ప్రత్యేక అవగాహన



**కాప్రా,మే16.అక్షర టైమ్స్:**-జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మిగడ్డ బీజేఆర్ కాలనీలో శనివారం డెంగ్యూ వ్యాధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు డెంగ్యూ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు వివరించారు.ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం, చెత్త పేరుకుపోనీయకుండా పరిశుభ్రత పాటించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎంటమాలజీ విభాగం సిబ్బంది, జమ్మిగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, స్థానిక కాలనీ వాసులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల ఆరోగ్య రక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

## 25 కేజీల గంజాయి,60 లీటర్ల నాటు సారా ట్రాన్స్ఫార్మర్ రాగి తీగ స్వాధీనం

- ఆటోలో తరలిస్తుండగా ఆరుగురు పట్టివేత

- సీతానగరంలో వాహన తనిఖీల్లో పోలీసుల విజయవంతమైన దాడి





**సీతానగరం,మే16.అక్షర టైమ్స్:** తూర్పుగోదావరి జిల్లాలో అక్రమ మత్తు పదార్థాల రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. కోరుకొండ సర్కిల్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల్లో భారీగా గంజాయి, నాటు సారా స్వాధీనం చేసుకుని ఆరుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.తూర్పుగోదావరి జిల్లా డీఎస్పీ చి. జీవన ఆదేశాలతో కోరుకొండ సీఐ ఎస్ వీ వీ ఎస్ మూర్తి ఆధ్వర్యంలో సీతానగరం పోలీస్ సిబ్బంది శుక్రవారం సాయంత్రం కోరుకొండ గ్రామ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఏ పి 39యు వి 7085 నంబర్ గల ఆటోను ఆపి తనిఖీ చేయగా అందులో 25 కేజీల గంజాయి, 60 లీటర్ల నాటు సారా ట్రాన్స్ఫార్మర్ రాగి తీగ లభ్యమైంది. వెంటనే ఆటోలో ఉన్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

## ప్లాస్టిక్ రహిత రాష్ట్రం ప్రభుత్వ లక్ష్యం

- ప్లాస్టిక్ రహిత కావలి గా మన ప్రతిజ్ఞ

- మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్



**కావలి,మే16.అక్షర టైమ్స్:-** ప్లాస్టిక్ రహిత రాష్ట్రం ప్రభుత్వ లక్ష్యం అని, అలాగే ప్లాస్టిక్ రహిత కావలి గా మన కావలి మున్సిపాలిటీని చేసుకుందాం అని కావలి మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ పూనారు. శనివారం కావలి పట్టణంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా పురపాలక సంఘ కమీషనరు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రజలకు ప్లాస్టిక్ రహిత రాష్ట్రం మన లక్ష్యం, ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా ఉంచవలెనని ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ పూనారు. అవగాహన కార్యక్రమము నిర్వహించినారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ సిబ్బంది, శానిటరి సెక్రటరీలు, మేస్త్రీలు మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సభకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్న వైనం

- పరిశీలించిన జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల

- ఎస్పీ అజిత వెజెండ్ల





**కావలి,మే16.అక్షర టైమ్స్:-** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభకు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. నెల్లూరు జిల్లా కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పర్యటనకు ఈనెల 19వ తేదీన రానున్నారు. అందుకు గాను ఏర్పాట్లు చకచక జరుగుతున్నాయి. శనివారం తుమ్మలపెంట గ్రామంలో సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలసి జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, కలెక్టర్ హిమాన్స్ శుక్ల పరిశీలించారు. సీఎం హెలికాప్టర్ ల్యాండింగ్ హెలిపాడ్ ప్రాంతం, బహిరంగ సభ ప్రదేశం, సీటింగ్ ఏర్పాట్లు, కాన్వాయ్ రాకపోకలు, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19న కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించే "మత్స్యకారుల సేవలో" కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని, ఇక్కడ నుంచి మత్స్యకారుల బ్యాంకు ఖాతాలకు ఆర్థిక సహాయం నగదును జమ చేస్తారని చెప్పారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ సౌజన్య, ఫిషరీస్ జెడి డాక్టర్ శాంతి, కావలి ఆర్డీవో ఎలీషా, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, డిపిఓ వసుమతి, విద్యుత్ శాఖ ఎస్ఈ రాఘవేంద్రన్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పల్లె బాట పట్టిన "మనబడ్జ్ఞ న బాట" బృందం

- మండుటెండలో ఇంటింటికి తిరిగిన ఎంఈఓ గోవిందయ్య





**కావలి,మే16.అక్షర టైమ్స్:-** భగభగ మండుతున్న ఎండలో సైతం కర్తవ్యాన్ని విజయపథంలో ముందుకు తీసుకు పోవాలనే సంకల్పంతో మండలంలో జరుగుతున్న మనబడి ఞ్జన బడి కార్యక్రమంలో కావలి ఎంఈఓ.1 బండి గోవిందయ్య పల్లెబాట పట్టి పిల్లలు, వారి తల్లిదండ్రులను కలిశారు. శనివారం మనబడి జ్ఞాన బాట కార్యక్రమంలో భాగంగా చెన్నాయపాలెం, పాముగుంటపాలెం గ్రామాల లో ఉన్న ఎంపీపీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బందితో కలసి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య తల్లిదండ్రులతో కలిసి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించండి, ప్రావీణ్యత పొందిన ఉపాధ్యాయులచే మంచి విద్యాబోధన అందించబడుతుందని అవగాహన కల్పిస్తూ ఇంటింటికి తిరిగారు. సందర్భంగా ఇంటింటికి తిరిగి 5+ వయసు కలిగిన, 5వ తరగతి పూర్తి అయిన విద్యార్థులు, 8వ తరగతి పూర్తి అయిన విద్యార్థులను పాఠశాలల్లో చేరాలని, అందరూ కలిసి ర్యాలీలో నిర్వహించి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను కలిసి పాఠశాల ప్రారంభం నాటికి విద్యార్థులందరూ బడిలో చేరాలని తెలియజేయడం జరిగింది.

# పాల్వంచలో 'సిండికేట్' మాఫియా

- సిండికేటు డాన్ గో ప (లీ) పా (టి ) శాసనం!

- 'నరసింహా' .. 'సు(రా) షూడు' అమలు

- బెల్ట్ షాపుల దందా కు .... ఆబ్కారి అధికారుల "మామూళ్ల" రక్షణ కవచం




**భద్రాద్రి కొత్తగూడెం,మే16.అక్షర టైమ్స్:-**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రాంతంలో మద్యం సిండికేట్ ఆగడాలు హద్దులు దాటుతున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోవాల్సింది పోయి, సిండికేట్ ఆజ్ఞలకు తలొగ్గుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "నరసింహా ... సు(రా)సుడు అమలు చేస్తారు." ఈ ప్రాంతంలో మద్యం అక్రమ దందాకు నిలువుటద్దంగా మారింది. ఈ మొత్తం వ్యవహారం వెనుక ((గ్రో)పరి(పా)టి మద్యం సిండికేట్ డాన్ అండదండలు ఉన్నాయన్నది బహిరంగ రహస్యం.

**'నేనే రాజు.. నేనే మంత్రి'**

పాల్వంచ, పెద్దమగుడి, ములకలపల్లి మండలాలను తన గుప్పిట్లోకి తీసుకున్న ఈ సిండికేట్, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి సొంత చట్టాలను అమలు చేస్తోంది. ఊరు, వాడ అనే తేడా లేకుండా బెల్ట్ షాపులను విస్తరించి, మద్యం ఏరులై పారేలా చేస్తోంది. అడ్డుకోవాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో సిండికేట్ నిర్వాహకులు 'నేనే రాజు.. నేనే మంత్రి' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

**స్టిక్కర్ ఉంటేనే విక్రయం.. ఎంఆర్పీకి మంగళం!**

నిబంధనల ప్రకారం ఎంఆర్పీ ధరకు మద్యం విక్రయించాలి. కానీ ఇక్కడ సిండికేట్ బెల్ట్ షాపు లతో కుమ్మక్కు అయి ఒక్కో బాటిల్‌పై అదనంగా రూ. 60 వసూలు చేస్తూ సామాన్యులను నిలువు దోపిడీ చేస్తున్నారు. వైన్ షాపులు, బార్ల నుండి సరఫరా అయ్యే బాటిళ్లకు ప్రత్యేక 'స్టిక్కర్లు' ఉంటేనే గ్రామాల్లో విక్రయించేలా నిబంధన పెట్టారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పాఠశాలలు, గుడులు, ఆసుపత్రుల పరిసరాల్లో కూడా మద్యం ఏరులై పారుతోంది.

**నేల వారి మా మూళ్ల లకు దాసోహం అయిన ఆబ్కారి శాఖ?**

ఈ అక్రమ దందా ఇంత బహిరంగంగా సాగుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారనే ప్రశ్నకు 'మామూళ్లు' అనే సమాధానం వినిపిస్తోంది.అధికారుల నెలవారీ వేతనాల కంటే ఈ మామూళ్ల ద్వారా వచ్చే ఆదాయమే పదిరెట్లు ఎక్కువగా ఉండటంతో, వారు సిండికేట్‌కు రక్షణ కవచంగా మారుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అప్పుడప్పుడు నామ మాత్రపు దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, అసలు సూత్రధారులను మాత్రం టచ్ చేయడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

**ఏసీబీ రంగంలోకి దిగాల్సిందే!**

ఈ వ్యవస్థీకృత నేరాన్ని అరికట్టాలంటే కేవలం ఆబ్కారి శాఖపై ఆధారపడటం వృథా అని, అవినీతి నిరోధక శాఖ (ACB) తక్షణమే రంగంలోకి దిగాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. మద్యం సిండికేట్ వెనుక ఉన్న రాజకీయ, అధికారిక శక్తులపై సమగ్ర విచారణ జరిపించి, ప్రజల జేబులకు గండి కొడుతున్న దోషులను కఠినంగా శిక్షించాలని పాల్వంచ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. యువత వ్యసనాల బారిన పడి నిర్వీర్యం కాకముందే ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నెల బావిలో యువకుడి మృతదేహం కలకలం

- కొట్టి చంపారని బాధిత కుటుంబ సభ్యుల ఆరోపణ

- పెద్ద ఎత్తున శవంతో రాస్తారోకో

- ఎట్టకేలకు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు





**కావలి/కొండాపురం,మే16.అక్షర టైమ్స్:-** నేల బావిలో యువకుడిని కొట్టి పడవేసిన సంఘటన శనివారం ఉదయం కలకలం రేపింది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కావలి డివిజన్ లోని కొండాపురం మండలం సత్య వోలు గ్రామం సమీపంలో నేలబావిలో జడ రసూల్ (35) అనే యువకుడి మృతదేహం లభ్యమయింది. కొండాపురం మండలం గానుగపెంట గ్రామానికి చెందిన జడ రసూల్, జడ మాల్యాద్రి, హాజరత్తయ్య అనే ముగ్గురు సత్య వోలు వద్ద శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంతో రోడ్డుపై వస్తుండగా అదే సమయంలో అటుగా కారులో సివిల్ సప్లై డిటీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు, అతని కుమారుడు వస్తున్నారు. బైకు కారును ఢీ కొనడంతో ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. సమీపంలోని శ్రీనివాసులు బంధువులు హుటాహుటిన చేరుకున్నారు. క్షణికావేశంతో జరిగిన సంఘటనలో కారులోని రాడ్డుతో హజరత్ ను కొట్టారు. గాయపడిన హజరత్ ను తన వెంట ఉన్న మాల్యాద్రి బైక్ మీద సమీప గ్రామంలో ఉన్న సత్యవోలు గ్రామంలో చేర్చి తిరిగి సంఘటన స్థలం నకు వచ్చేసరికి రసూల్ కనిపించలేదు, కారులోని వారు, వారికి మద్దతుగా వచ్చిన వారు అక్కడ నుంచి వెళ్లిపోయారు. రాత్రి అంతా ఎక్కడ వెతికినా రసూల్ దొరకక పోవడంతో, శనివారం ఉదయం బంధువులు, కుటుంబీకులు సంఘటన స్థలం పరిసరాల్లో వెతకడంతో నెలబవిలో రసూల్ మృతదేహం కనిపించింది. దీంతో బంధువులు పోలీస్ లకు సమాచారం ఇచ్చి ఎమ్మార్పీఎస్ వారి సహకారంతో మృతదేహంతో రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. సంఘటనా స్థలానికి చేరుకున్న కావలి డిఎస్పి రమణ కుమార్, కొండాపురం, కావలి, కలిగిరి పోలీస్ యంత్రాంగం సమస్యను పరిశీలించారు. వివాదానికి కారకులైన బాధితుల పై రసూల్ కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో వారిని అరెస్ట్ చేసేంతవరకు శవాన్ని తీసేది లేదని డిమాండ్ చేశారు. కారులో వచ్చిన సివిల్ సప్లై డ్యూటీ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు, అతని కుమారుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే వారికి సహకరించిన మరి కొంతమందిపై కూడా అనుమానం వ్యక్తం చేయడంతో వారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ రాస్తారోకో జరిగిన సందర్భంలో పోలీసులకు బాధిత కుటుంబ సభ్యులకు మధ్య కొంత ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు పంచనామా నిమిత్తం తరలించారు. రసూల్ మృతదేహంపై పోలీసులు విచారణ చేపట్టి పోస్టుమార్టం అనంతరం దోషులను చట్టప్రకారంగా చర్యలు చేపడతామని తెలిపారు. మృతుడు రసూల్ కుటుంబ సభ్యులు, బంధువులు ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ విషయంలో బొగ్గుమంటున్నారు. రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సివిల్ సప్లై డిటీ శ్రీనివాసులు, అతని కుమారుడిని, అలాగే వారికి సహకరిస్తున్న, మరికొందరు సహచరులు, కొండాపురం ఎస్సై లను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన న్యాయం చేయవలసిన కొండాపురం ఎస్సై మాల్యాద్రి తన సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాసులు నాయుడు పక్షాన వత్తాసు పలుకుతూ మృతుడు రసూల్ ఒక దళిత కులానికి చెందిన వాడని నిర్లక్ష్యంగా కేసును నీరు కార్చాలని చూస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ నేతలు, దళిత సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

# మండపంలో ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు

పనిచేయ కుండానే మస్టర్లు..

ఫోటోలు అప్లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారంటూ జనసేన నేతల ఆగ్రహం

ఏపీవో శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్ ను నిలదీసిన ఉపాధి కూలీలు









**శంఖవరం,మే16.అక్షర టైమ్స్:-**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో శంఖవరం మండల పరిధిలోని మండపం గ్రామం లో గ్రామీణ ఉపాధి హామీ పథక పనుల్లో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని జనసేన పార్టీ నాయకుడు పోలం వెంకటరత్నం ఆరోపించారు. శనివారం ఉదయం మండపం గ్రామంలోని ఊర చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో మూడు ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు నిర్వహించాల్సి ఉండగా, కేవలం రెండు చోట్ల మాత్రమే పనులు కొనసాగిస్తున్నారని, మరోవైపు ఊర చెరువు వద్ద ఎలాంటి పనులు జరగకపోయినా గత కొన్ని రోజులుగా కూలీల పేర్లపై మస్టర్లు నమోదు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పని చేయకుండానే సంబంధిత పనులకు సంబంధించిన ఫోటోలను తప్పుడు విధంగా ఉపాధి హామీ వెబ్సైట్లో అప్లోడ్ చేసి వేతనాలు పొందుతున్నారని మండిపడ్డారు. శనివారం ఉదయం కూడా పనులు లేకుండానే ఫోటోలు వెబ్సైట్కు పంపించారని ఆరోపిస్తూ, అసలు పనులు జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని పాత్రికేయులు స్వయంగా పరిశీలించాలని కోరారు. అనంతరం గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ఎంపీడీవో నాగేంద్రను వివరణ కోరగా, విషయాన్ని క్షేత్రస్థాయిలో కి పరిశీలించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పోలం విష్ణుమూర్తి, చాగంటి అప్పారావు, సుంకర వెంకట సూరి, పొప్పల చక్రరావు, దార్ల శ్రీను, ఇనకోటి మరియమ్మ, ముఖే మణి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**అమడగూరు,మే16.అక్షర టైమ్స్:-**ఆమడగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని అపర్ణ ఆధ్వర్యంలో శనివారం డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.దోమ పుట్టకూడదు ఫ్రైడే, డ్రై డే, డెంగ్యూ నివారణ మన అందరి బాధ్యత అనే నినాదాలతో డెంగ్యూ దినోత్సవం ర్యాలీ నిర్వహించడం జరిగింది డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ డెంగ్యూ గురించి మరియు డెంగ్యూ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రజలకు తెలియజేశారు అంతేకాకుండా ప్రజలు దోమలు కొట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు వేపాకు పొగ, దోమలకు సెగ అను నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో మానవహారం ఏర్పాటు చేసి డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని డాక్టర్ అపర్ణ,మాట్లాడుతూ డెంగ్యూ,నిర్మూలనకు దోమతెరలు తప్పనిసరిగా వాడాలన్నారు. ఇంటి ఆవరణంలో , నేటి కుళాయిల దగ్గర నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇంటి చుట్టుపక్కల పనికిరాని చెత్తాచెదరం ఉంచకుండా ఊరు చివర బయట వెయ్యాలని వైద్యాధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని అపర్ణ, సూపర్వైజర్ ఇర్ఫాన్ భాష, ఎం ఎల్ హెచ్ పి, కార్తీక్, శ్రీలత, ఎం పి హెచ్ ఎ సౌబియా , (ఎమ్) లు,షాద్ అనిల్ ఖాన్, పి బాబు, ఏఎన్ఎం,లు, గాయత్రి, నాగలక్ష్మి మల్లేశ్వరి, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇరవైఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



గిద్దలూరు,మే16.అక్షర టైమ్స్:-గిద్దలూరు పట్టణంలోని ఎస్టీ కాలనీ నందు నివాసం ఉండే రాగిరి. రవణమ్మ మేకలు కాసుకుంటూ జీవనం సాగిస్తున్నారు అయితే ఇటివలే దురదృష్టశత్తు కుక్కల దాడిలో మేకలు మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తన సొంత నిధులతో 25,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి మరలా జీవాలు తీసుకుని ఆర్థికంగా ముందుకు సాగాలని అలాగే కుటుంబానికి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ , పట్టణ అధ్యక్షుడు , కౌన్సిలర్ లు వార్డు నాయకులు, టీడీపీనాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధ ప్రతిజ్ఞ లో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే



**గిద్దలూరు,మే16.అక్షర టైమ్స్:**-గిద్దలూరు పట్టణంలోని పర్యావరణ పరిరక్షణలో భాగంగా గిద్దలూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' పిలుపులో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఏకకాల వినియోగ ప్లాస్టిక్) వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కోరుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు కలిసి భారీ ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ., ప్లాస్టిక్ భూతద్దంలా పర్యావరణాన్ని ప్రజల ఆరోగ్యాన్ని అతలాకుతలం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే తరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని మానిపించి, ప్రత్యామ్నాయంగా జనపనార, గుడ్డ సంచులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం. ప్లాస్టిక్ వాడకం మానండి - నగరాన్ని కాపాడండి" అంటూ ఎమ్మెల్యే గిద్దలూరు పట్టణంలోని ప్రజలను కోరారు ప్లాస్టిక్ మహమ్మారిని తరిమి కొడతామని పర్యావరణాన్ని కాపాడుకుంటామని సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ , మున్సిపల్ కమిషనర్ , సిబ్బంది, మహిళలు, కౌన్సిలర్ లు స్థానిక వార్డు నాయకులు పెద్ద సంఖ్యలో స్వచ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# సబ్ జైలుని సందర్శించిన సివిల్ జడ్జి



**గిద్దలూరు,మే16.అక్షర టైమ్స్:**-గిద్దలూరు పట్టణంలోని సబ్ జైల్ ను జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఇన్చార్జి సెక్రటరీ మరియు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ సీహెచ్. వి. రామకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైల్లో ఉన్న ప్రతి ఒక్కరి కేసుల వివరములను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి ప్రవర్తించాలన్నారు. క్షణికావేశంలో నేరాలు చేయకూడదని తెలియజేశారు. బెయిల్, సింగిల్ షూరిటీ మరియు అర్హులకు ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు. బెయిల్ పొందిన వారు సదరు కేసు పూర్తయ్యే వరకు కోర్టు ముందు ప్రతి వాయిదాకు హాజరు కావాలన్నారు. తదుపరి ఖైదీలకు అందుతున్న సదుపాయములను ,ఆహార పదార్థములను మరియు సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కె. భరత్ చంద్ర ,లీగల్ ఎయిడ్ న్యాయవాది బి .రాజ్ కుమార్ నాయక్, సబ్ జైల్ సూపరింటెండెంట్ యూ. లింగారెడ్డి, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు ,జైల్లో ఉన్న ఖైదీలు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# అల్జీమర్స్, క్యాన్సర్ చికిత్సలో కీలక ముందడుగు


### భారత శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ

### అల్జీమర్స్, క్యాన్సర్ వంటి వ్యాధుల చికిత్సలో కొత్త ఆశలు

### కణాల్లోని 'ఆటోఫేజీ' ప్రక్రియపై భారత శాస్త్రవేత్తల కీలక పరిశోధన

### కణాల వ్యర్థాలను తొలగించడంలో 'ఎక్సోసిస్ట్ కాంప్లెక్స్' పాత్ర గుర్తింపు

ఈ ఆవిష్కరణతో కొత్త ఔషధాల తయారీకి మార్గం సుగమం అల్జీమర్స్, పార్కిన్సన్స్, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో సరికొత్త ఆవిష్కరణకు భారత శాస్త్రవేత్తలు మార్గం సుగమం చేశారు. కణాలు తమను తాము శుభ్రం చేసుకునే 'ఆటోఫేజీ' అనే కీలక ప్రక్రియలో ఇప్పటివరకు తెలియని ఒక కొత్త అంశాన్ని గుర్తించారు. బెంగళూరులోని జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్ (జేఎన్‌సీఏఎస్ఆర్) పరిశోధకులు ఈ ఘనత సాధించారు.శరీరంలోని కణాలు దెబ్బతిన్న భాగాలను, అనవసర వ్యర్థాలను తొలగించుకునే సహజ ప్రక్రియనే ఆటోఫేజీ అంటారు. ఈ ప్రక్రియ సరిగ్గా జరగనప్పుడు కణాల్లో వ్యర్థాలు పేరుకుపోయి అల్జీమర్స్, హంటింగ్టన్స్ వంటి నాడీ సంబంధిత వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా ఎక్కువ కాలం జీవించే నాడీ కణాలపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది.క్యాన్సర్ విషయంలో ఆటోఫేజీ రెండు రకాలుగా పనిచేస్తుంది. వ్యాధి ప్రారంభ దశలో కణాల్లోని వ్యర్థాలను తొలగించి క్యాన్సర్ రాకుండా అడ్డుకుంటుంది. అయితే, క్యాన్సర్ కణాలు పెరిగాక, అవే ఈ ప్రక్రియను తమ మనుగడ కోసం వాడుకుంటాయి. అందుకే ఈ ప్రక్రియను నియంత్రించడంపై శాస్త్రవేత్తలు దృష్టి సారించారు.జేఎన్‌సీఏఎస్ఆర్ ప్రొఫెసర్ రవి మంజితియా నేతృత్వంలోని బృందం, కణాల్లోని అణువులను ఉపరితలానికి చేరవేస్తాయని భావించే 'ఎక్సోసిస్ట్ కాంప్లెక్స్' అనే ప్రోటీన్ల బృందానికి ఆటోఫేజీలో కూడా కీలక పాత్ర ఉందని కనుగొన్నారు. ఈ బృందంలోని 8 ప్రోటీన్లలో 7 కలిసి, కణాల్లోని చెత్తను



చుట్టివేయడానికి అవసరమైన 'చెత్త సంచుల' (ఆటోఫాగోజోములు) తయారీకి సహాయపడతాయని గుర్తించారు. ఈ ప్రోటీన్లు లోపిస్తే, ఆటోఫేజీ ప్రక్రియ ఆగిపోతుందని తేల్చారు.ఈస్ట్ కణాలపై జరిపిన ఈ పరిశోధన ఫలితాలు వైద్య రంగంలో కొత్త చికిత్సల అభివృద్ధికి దోహదపడతాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత 'ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

# ఈ ఏడాది గూగుల్‌లో టూరిస్టులు వెతికిన టాప్ ప్లేసులు ఇవే

### మొదటి స్థానంలో ఏముందంటే

### 'ఇయర్ ఇన్ సెర్చ్ 2025' జాబితా విడుదల చేసిన గూగుల్

### భారతీయులు ఎక్కువగా సెర్చ్ చేసిన ప్రాంతాలు ఇవేనట!

:మరికొన్నిరోజుల్లో 2025 ముగియబోతోంది. ఇయర్ ఎండింగ్ సందర్భంగా గూగుల్ తన "ఇయర్ ఇన్ సెర్చ్ 2025" పేరుతో నివేదిక విడుదల చేసింది. ఇందులో 2025లో భారతీయులు ఎక్కువగా సెర్చ్ చేసిన ప్రాంతాలను లిస్ట్ చేసింది. ఈ జాబితాలో మహాకుంభమేళా అగ్రస్థానంలో నిలిచింది. తర్వాత ఫిలిప్పీన్స్, జార్జియా, మారిషస్, మాల్దీవులతోపాటు దేశీయంగా కశ్మీర్, సోమనాథ్, పాండిచ్చేరి ప్రాంతాలను ఎక్కువ మంది సెర్చ్ చేశారు. ఈ క్రమంలో మనదేశంలో ఆ ట్రెండింగ్ డెస్టినేషన్స్ ప్రత్యేకతలు ఏంటో తెలుసుకుందామా!2025లో గూగుల్ 'ట్రెండింగ్ ట్రెండ్స్' జాబితాలో 'మహా కుంభమేళా' అగ్రస్థానంలో ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకగా మహా కుంభమేళాను నిర్వహిస్తారు. సుప్రసిద్ధ క్షేత్రం ప్రయాగ్‌రాజ్‌లో 2025 జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజులపాటు నిర్వహించిన ఈ మహోన్నత కార్యక్రమంలో కోట్లాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు సాధారణ ప్రజలతోపాటు సాధువులు, అఘోరీలు, నాగసాధువులు ఎక్కడెక్కడి నుంచో తరలివచ్చారు.తొలి ద్వాదశ జ్యోతిర్లింగంగా గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయం ప్రసిద్ధి. ఓ వైపున అరేబియన్ మహా సముద్రం, మరో వైపున హిరన్-కపిల-సరస్వతీ నదుల త్రివేణీ సంగమంతో భక్తులను ఆకట్టుకుంటుంది. జ్యోతిర్లింగ స్వరూపుడైన పరమేశ్వరుడు ఇక్కడ సోమనాథుడిగా పార్వతీసమేతుడై భక్తులను అనుగ్రహిస్తాడు. అలాగే, ఆలయ ప్రాంగణంలోనే అన్నపూర్ణాదేవి, వినాయకుడు, హనుమంతుడు తదితర దేవతల ఉప ఆలయాల్ని సందర్శించవచ్చు. 2025లో భారతీయులు సోమనాథ్ దేవాలయ సందర్శనలు, తీర్థయాత్ర మార్గాలు, గుజరాత్ తీర ప్రాంతంలో మెరుగైన మౌలిక సదుపాయాల గురించి సమాచారం కోసం వెతికినట్లు గూగుల్ తెలిపింది.ఫ్రెంచ్ సామ్రాజ్యవాద పాలన నాటి ముద్రలు, ఆధ్యాత్మికత, ప్రకృతి సహజ సౌందర్యానికి పాండిచ్చేరి ప్రసిద్ధి చెందింది. అందుకే, వారాంతపు విహారయాత్రలకు ట్రెండింగ్ డెస్టినేషన్‌గా పాండిచ్చేరి మారింది. అలాగే, ఫ్రెంచ్ నిర్మాణ శైలిలో నిర్మించిన భవనాలు, విశాలమైన బౌలేవార్డ్‌లు, అందమైన వీధులు ఐరోపాలో ఉన్న అనుభూతిని కలిగిస్తాయి. ఇక్కడ అరబిందో ఆశ్రమం, యూనివర్సల్ సిటీగా ప్రసిద్ధి చెందిన ఆరోవిల్లే ప్రసిద్ధి చెందింది. అంతేకాకుండా, ప్రొమెనేడ్ బీచ్, ప్యారడైజ్ బీచ్, సెరెనిటీ బీచ్ వంటివి పర్యాటకులకు విశ్రాంతిని, సాహస క్రీడలను అందిస్తాయి. ఇది తీర ప్రాంతం కావడంతో వాతావరణం కూడా ఆహ్లాదకరంగా ఉంటుంది. 2025లో









ఆరోవిల్లే, కేఫ్‌లు, బీచ్‌లు, బోటిక్ స్టేల కోసం ఎక్కువగా సెర్చ్ చేశారట.అద్భుతమైన ప్రకృతి సౌందర్యం, మంచుతో కప్పబడిన పర్వతాలు, అందమైన లోయలు, సరస్సులు, పచ్చని పచ్చిక బయళ్లు, చినార్ చెట్లు, ప్రశాంతమైన వాతావరణం కారణంగా కశ్మీర్‌ను 'భూలోక స్వర్గం' అని పిలుస్తారు.

శ్రీనగర్‌లోని దాల్ సరస్సు, పిర్ పంజల్ శ్రేణిలోని హిల్ స్టేషన్, పహల్గామ్‌లోని దట్టమైన పైన్ అడవులు, పచ్చని మైదానాలు, హైకింగ్ (ప్రకృతిలో నడవడం), క్యాంపింగ్ (బయట గుడారంలో ఉండటం) వంటి వాటికి అనువైన ప్రదేశం. అంతేకాకుండా, శంకరాచార్య ఆలయం, హజ్రత్‌బాల్ మందిరం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలను కూడా ఇక్కడ సందర్శించవచ్చు.

2025లో పహల్గామ్ దాడి అనంతరం అక్కడ పర్యాటకం క్షీణించిందని భావించినప్పటికీ ఈ ప్రాంతం గూగుల్ సెర్చ్ జాబితాలో ప్రముఖ స్థానంలో నిలిచింది. కశ్మీర్ ప్రకృతి అందాలు, సంస్కృతి, ఆతిథ్యం పట్ల భారతీయులకు ఉన్న ఆకర్షణను ప్రతిబింబించాయి.

## తినే ఆహారమే కాదు ఈ అలవాట్లు కూడా పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ తగ్గించేస్తాయట.. తస్మాత్ జాగ్రత్త సుమా..



తినే ఆహారానికి, స్పెర్మ్ కౌంట్ కి మధ్య సంబంధం ఉందా? అంటే అవును అని చెప్పాలి. ఈ రెండిటికి మధ్య సంబంధం తప్పకుండా ఉంది. సరైన ఆహారం తినకపోయినా, తప్పుడు ఆహారాలు తినడం వల్ల స్పెర్మ్ కౌంట్ తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. కనుక పురుషులు లైంగిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి ఏమి తినాలో? ఏమి తినకూడదో డాక్టర్ సుదీప్ సమంత్ చెప్పిన విషయాలను గురించి ఈ రోజు తెలుసుకుందాం.. స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి లేదా పెంచడానికి మొదటి నియమం సరైన జీవనశైలి. అంటే ఏడు నుంచి ఎనిమిది గంటలు గాఢంగా నిద్రపోవడం, ఒత్తిడి లేకుండా ఉండటం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. పురుషుడు ఎంత చురుగ్గా ఉంటే.. అతని స్పెర్మ్ కౌంట్ అంత ఎక్కువగా ఉంటుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం మద్యం స్పెర్మ్ కౌంట్ కి అతి పెద్ద విలన్. అధికంగా మద్యం సేవించడం వల్ల స్పెర్మ్ కౌంట్ ఎక్కువగా దెబ్బతింటుంది. అయితే మద్యం తాగడం మాత్రమే కాదు అతిగా ధూమపానం చేయడం వల్ల కూడా స్పెర్మ్ కౌంట్ తగ్గుతుంది. చిప్స్ వంటి ఫాస్ట్ ఫుడ్ ను క్రమం తప్పకుండా తినేవారిలో వీర్యకణాల సంఖ్య వేగంగా తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

**లక్ష్మీదేవి అనుగ్రహం కావాలంటే వెంటనే ఈ అలవాట్లకు స్వస్తి చెప్పండి**

స్పెర్మ్ కౌంట్‌ను ఎలా నిర్వహించాలంటేజ ఛ

ఉదయాన్నే నిద్ర లేచి తేలికపాటి వ్యాయామం చేయండి. రోజూ జిమ్‌కి వెళ్తే చాలా మంచిది. రోజంతా చురుకుగా, ప్రశాంతంగా గడపండి.

తినే ఆహారంలో పుష్కలంగా కూరగాయలు చేర్చుకోండి. రోజుకు కనీసం ఒక పండు తినండి. మీరు పుచ్చకాయ, ఆపిల్, జామ తినవచ్చు.

ఒత్తిడిని తగ్గించుకోండి. మొబైల్ వాడకాన్ని తగ్గించండి.

మానసికంగా ప్రశాంతంగా ఉండేలా పుస్తకాలు చదవండి . సినిమాలు చూడండి.


మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

## రాగిజావ రోజూ తాగుతున్నారా లాభాలు సరే నష్టాలు తెలిస్తే..




ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. రోజూ రాగిజావ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. మంచి పోషకాలను కలిగి ఉంటుంది. విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్‌లు, ఫైబర్‌లు, కొవ్వులు, ప్రొటీన్‌ల వంటి అన్ని అవసరమైన స్థూలపోషకాలను కలిగి ఉంటుంది. ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఇక మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు రాగిజావకు దూరంగా ఉంటేనే మంచిది. బరువు పెరగాలనుకునేవారు రాగి జావను ఎక్కువగా తీసుకోవద్దు. కొంచెంగా తీసుకోవచ్చు. ఎందుకంటే రాగజావ వినియోగంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. రాగి జావ అధిక వినియోగం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వచ్చే అవకాశముంది. కొందరికి దీని వల్ల కొందరిలో అలర్జీ వంటివి కూడా రావొచ్చు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు రాగులు తినకపోవటం మంచిది. రాగిలో థైరాయిడ్ గ్రంథి సాధారణ పనితీరుకు ఆటంకం కలిగించే గోయిట్రోజెన్‌లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, రాగి జావ ఎక్కువగా తీసుకోవటం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి సమస్యలు వచ్చే అవకాశముందని చెబుతున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## సమ్మర్ స్పెషల్.. మామిడి పళ్లతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. పండ్లలో రారాజు మామిడి.. వేసవి కోసం అందరూ ఎదురు చూసేది మామిడి పండ్ల కోసమే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. సమ్మర్ స్పెషల్ మామిడి పండ్లు కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కూడా అనేక ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. మామిడి పండ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మామిడి పండ్లతో జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మామిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లు తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్ వ్యాధులు దరిచేరకుండా శరీరానికి మంచి ఇమ్యూనిటి పవర్‌లా పనిచేస్తుంది. మామిడి పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి మరియు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పడతాయి. అంతేకాదు.. మామిడి పండ్లలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపుకు మేలు చేస్తుంది. మంచి దృష్టికి విటమిన్ ఎ అవసరం. వయస్సు సంబంధిత కంటి వ్యాధులను నివారించడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## దీనిని ఎడారి రాజు అని అంటారు.. ఎక్కడ దొరికినా వదిలిపెట్టకండి.. ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..



వేసవి కాలం వచ్చిందంటే చాలు దాహార్తిని తీర్చుకోవడానికి ఎక్కువగా పుచ్చకాయని తినడానికి ఇష్టపడతారు. ఈ పండు శరీరాన్ని చల్లబరుస్తుంది. శరీరంలోని నీటి లోపాన్ని నివారిస్తుంది. అయితే ఇప్పుడు పసుపు పుచ్చకాయ కూడా మార్కెట్లోకి వచ్చింది. దీనిని ప్రజలు చాలా ఇష్టపడుతున్నారు. ఈ పసుపు పుచ్చకాయ భారతదేశంలో ఎక్కడి నుంచి వచ్చింది? ఇది శరీరానికి ఎలాంటి ప్రయోజనాలను అందిస్తుందో తెలుసుకుందాం. వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యూసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు  పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.ట వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యూసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.

1 / 9

గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

2 / 9

భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే..  పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు. భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు.

3 / 9

సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది.

4 / 9

శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

5 / 9

జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు.

6 / 9

బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది. బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది.

7 / 9

రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.

8 / 9

గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రులైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రులైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.



## ముఖానికి బాదం నూనె రాసుకుంటున్నారా..? అయితే, ఈ విషయాలు తెలుసుకోండి



బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... బాదం పప్పు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో అందరికి తెలుసు. అలాగే, బాదం నూనెలో కూడా అందం, ఆరోగ్యానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు. బాదంలో విటమిన్లు, పోషకాలు చర్మ సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. బాదం నూనెతో జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం బాదం నూనె ముఖానికి రాస్తే స్కిన్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బాదం నూనెలోని కొన్ని అంశాలు చర్మంలో దురద, మంటను కలిగిస్తాయని చెబుతున్నారు. ఆయిలీ స్కిన్ ఉన్నవారు బాదం నూనె ముఖానికి రాస్తే మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కొంతమందికి బాదం అలెర్జీని కలిగిస్తుంది. నూనె రాస్తే చర్మం ఎర్రబడుతుంది, దురద, వాపు వస్తుంది. బాదం నూనె ముఖానికి రాయటం వల్ల ముఖం జిడ్డుగా అనిపిస్తుంది. దీనివల్ల ముఖం అందంగా కనిపించదు. ఆయిలీగా ఉంటుంది. అలాగే బాదం నూనె ముఖానికి రాసి ఎండలోకి వెళితే చర్మం రంగు మారుతుంది. చర్మం రంగు సరిగ్గా ఉండదు. అలోవెరా ఇలా రాస్తే, ముఖం మెరుస్తూ కనపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## పరగడుపున మునగాకు నీటిని తాగితే ఊహించని ప్రయోజనాలు మీ సొంతం



మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగ చెట్టులో ఎవరూ ఊహించని ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆయుర్వేదంలో మునగాను అనేక చికిత్సలకు ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. మునగను పోషకాహార శక్తి కేంద్రంగా చెబుతారు.మునగాకు, కాయల వాడకంతో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువును నియంత్రిస్తుంది. పోషకాలతో నిండిన మునగాకు నీళ్ళు రోజు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, విరేచనాలు, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో మునగాకు నీళ్ళు సహాయపడుతాయి. మునగాకు నీళ్ళలో ఐసోథియోసైనేట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పాలీఫెనాల్, టానిన్లు, సాపోనిన్లు వంటివి మునగాకులో ఉంటాయి. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు మునగాకులో ఉంటాయి.

## ఎప్పుడు పడితే అప్పుడు పెరుగు తింటే ఏం జరుగుతుంది ఈ విషయం తెలియకపోతే ప్రమాదమే



వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, పెరుగును ఎప్పుడు పడితే అప్పుడు తింటే జలుబు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. పెరుగు చల్లని గుణం కలిగి ఉండటం వల్ల, దానిని ఉదయం లేదా మధ్యాహ్నం భోజనంలో తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉదయం భోజనంలో పెరుగు తీసుకుంటే జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుది. ముఖ్యంగా శరీరంలో వేడి ప్రభావం తగ్గుతుంది. మధ్యాహ్నం పెరుగు తీసుకుంటే శరీరం చల్లగా ఉంటుంది. ముఖ్యంగా వేసవి వేడి నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. రాత్రి పెరుగు తింటే దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల పెరుగు జీర్ణం కావడం కష్టం అవుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పెరుగు తింటే జీర్ణ సమస్యలు వస్తాయి. దీనివల్ల గ్యాస్, ఆమ్లత వంటి సమస్యలు వస్తాయి. వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, లాక్టోస్ అసహనం ఉన్న వారు నైట్ టైం పెరుగును అస్సలు తినకపోవడమే మంచిది. ఒక వేల ఇలాంటి వారు రాత్రిపూట పెరుగును తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుంది. లాక్టోస్ అసహనం ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# రష్యా చమురుపై అమెరికా యూటర్న్

**మరో నెల రోజుల పాటు ఆంక్షలు పొడగింపు**

**రష్యా చమురుపై అమెరికా కీలక నిర్ణయం**

**మరో నెల రోజుల పాటు ఆంక్షల సడలింపు**

**పొడిగిస్తూ ప్రకటన**



ప్రపంచ ఇంధన మార్కెట్లలో కొనసాగుతున్న అస్థిరత మధ్య రష్యా చమురు విషయంలో అమెరికా వెనక్కి తగ్గింది. రష్యా చమురు కొనేందుకు ఇచ్చిన సడలింపును పొడిగించే ప్రసక్తే లేదని రెండ్రోజుల క్రితం ప్రకటించిన అగ్రరాజ్యం తాజాగా యూటర్న్ తీసుకుంది. రష్యా పెట్రోలియం ఉత్పత్తులపై మరో నెల రోజుల పాటు ఆంక్షలను సడలించింది. ఈ మేరకు అమెరికా ఆర్థికశాఖ ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయం గ్లోబల్ ఎనర్జీ సరఫరా గొలుసులో ఏర్పడిన ఒత్తిడిని తగ్గించేందుకు తీసుకున్నట్లు అమెరికా అధికారులు తెలిపారు. ఈనెల 17 లేదా అంతకంటే ముందే నౌకల్లో లోడైన చమురును మాత్రమే కొనుగోలు చేయాలని అమెరికా ఆర్థికశాఖ ఉత్తర్వులో పేర్కొంది. వచ్చే నెల 16 వరకు ఆంక్షల సడలింపు ఉంటుందని తెలిపింది. ఈ నెల రోజుల పాటు రష్యా పెట్రోలియం ఉత్పత్తులను ప్రపంచ దేశాలు కొనుగోలు చేయొచ్చని స్పష్టం చేసింది. కానీ అన్ని దేశాలకు ఈ సడలింపు వర్తించదు తెలిపింది. ఇరాన్, ఉత్తర కొరియా, క్యూబాకు చెందిన వ్యక్తులు, సంస్థలు లేదా జాయింట్ వెంచర్లతో ఎలాంటి లావాదేవీలు జరపడానికి ఈ లైసెన్స్ కింద అనుమతి ఉండదని వివరించింది. ట్రంప్ సర్కార్ 180 డిగ్రీల యూటర్న్ ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయంపై డెమొక్రాటిక్ సెనేటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిని సిగ్గుచేటుగా పేర్కొంటూ, ఇది అమెరికా విదేశాంగ విధానంలో 180 డిగ్రీల యూటర్న్ అని విమర్శించారు. సీనియర్ డెమొక్రాట్ నాయకులు జీన్నే షాహీన్, చక్ షూమర్, ఎలిజబెత్ వారెన్ సంయుక్త ప్రకటనలో ట్రంప్ పరిపాలన తీసుకున్న నిర్ణయాన్ని ఖండించారు. రష్యా చమురు విక్రయాలకు సంబంధించిన రష్యా జనరల్ లైసెన్స్ 134 పునరుద్ధరించడం ద్వారా ఆంక్షల ప్రభావం తగ్గించారని ఆరోపించారు. అమెరికా ట్రెజరీ మంత్రి స్కాట్ బెసెంట్ కొన్ని రోజుల క్రితం ఇచ్చిన ప్రకటనలో రష్యా, ఇరాన్ చమురు లావాదేవీలకు సంబంధించిన సాధారణ లైసెన్స్‌ను ఇక పొడిగించబోమని చెప్పారు. అయితే తాజా నిర్ణయం ఆ మాటలకు విరుద్ధంగా ఉందని డెమొక్రాట్లు పేర్కొన్నారు. గ్లోబల్ రాజకీయ ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇరాన్‌తో సంబంధిత పరిస్థితులు రష్యాకు ఆర్థిక లాభం చేకూరుస్తున్నాయని సెనేటర్లు ఆరోపించారు. మార్చిలో రష్యా చమురు ఆదాయం గణనీయంగా పెరిగిందని వారు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించాలని డిమాండ్ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధాన్ని ప్రస్తావిస్తూ ట్రంప్ నిర్ణయంపై డెమొక్రాటిక్ సెనేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వారం రష్యా భారీ వైమానిక దాడులు జరిపి 18 మంది మరణానికి కారణమైందని వారు గుర్తు చేశారు. ఇలాంటి సమయంలో ఆంక్షలు సడలించడం రష్యాకు తప్పుడు సంకేతం పంపుతుందని పేర్కొన్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను రష్యాపై మరిన్ని కఠిన ఆంక్షలు విధించాలని డెమొక్రాట్లు డిమాండ్ చేశారు. లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం కొనసాగి మరిన్ని ప్రాణ నష్టం జరుగుతుందని హెచ్చరించారు. అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు భారీగా పెరిగాయి. ఇంధన సరఫరాను పెంచి ధరల పెరుగుదలకు కళ్లెం వేయాలన్న లక్ష్యంతో రష్యా, ఇరాన్ చమురుపై ఉన్న ఆంక్షలను గతనెలలో అమెరికా సడలించింది. ఫలితంగా దాదాపు 140 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు ప్రపంచ ఇంధన మార్కెట్లలో అందుబాటులోకి వచ్చింది. అప్పుడు కూడా సముద్రంలో ఉన్న నౌకల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపింది. ఆ తర్వాత కొద్ది రోజులకే ఈ మినహాయింపులు ప్రపంచ దేశాలన్నింటికీ వర్తిస్తాయని వెల్లడించింది.

# ముఖేశ్ అంబానీని దాటిన గౌతమ్ అదానీ

**ఆసియాలో అత్యంత ధనవంతుడిగా**

**బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్ల జాబితాలో ఆసియాలో అత్యంత సంపన్నుడిగా గౌతమ్**

**ముకేశ్ అంబానీని దాటి మొదటిస్థానంలో చేరుకున్న గౌతమ్ అదానీ**

**ప్రపంచ కుబేరుల జాబితాలో 19వ స్థానంలో ఉన్న అదానీ**



అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా మరోసారి అవతరించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీని వెనక్కి నెట్టి మొదటిస్థానంలోకి దూసుకెళ్లారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, గౌతమ్ అదానీ సంపద 92.6 బిలియన్ డాలర్లు ఉంది. ముకేశ్ అంబానీ సంపద 90.8 బిలియన్ డాలర్లుగా ఉంది. పోర్ట్స్ నుంచి ఎనర్జీ వరకు విస్తరించిన అదానీ గ్రూప్ షేర్లకు మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ ఓడరేవుల నెట్‌వర్క్, పునరుత్పాదక ఇంధనం, విమానాశ్రయాల నిర్వహణలో అదానీ గ్రూప్ దూసుకుపోతోంది. ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ రంగంలో అదానీ భారీ పెట్టుబడులు పెడుతోంది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ 200 బిలియన్ డాలర్లు దాటింది. ఇక, అదానీ గ్రూప్ స్టాక్స్ కూడా ఇటీవల భారీగా పెరిగాయి. అలాగే, అదానీ పవర్ 1 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 2 శాతం, అదానీ ఎనర్జీ, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్‌తో పాటు ఇతర కంపెనీల స్టాక్స్ నేటి ట్రేడింగ్‌లో లాభాల్లో కొనసాగుతున్నాయి. స్టాక్ ధరలు, వ్యాపార పనితీరు ఆధారంగా ఈ ర్యాంకుల్లో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతుంటాయి. అటు ప్రపంచ కుబేరుల జాబితాలో గౌతమ్ అదానీ 19వ స్థానంలో ఉన్నారు. ఇక ప్రపంచ స్థాయిలో చూస్తే! ఇదిలా ఉండగా, ప్రపంచ స్థాయిలో చూస్తే, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఆయన నికర సంపద సుమారు 656 బిలియన్ డాలర్లుగా ఉంది. అలాగే, గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ సహ వ్యవస్థాపకుడు ల్యారీ పేజ్ 286 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలో నిలిచారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 269 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో ఉన్నారు. అయితే, ప్రపంచ టాప్ 50 ధనవంతుల జాబితాలో భారత్ నుంచి ఉన్నవారు అదానీ, అంబానీ ఇద్దరే కావడం విశేషం. 'హిండెన్‌బర్గ్ నివేదికతో అదానీ గ్రూప్‌నకు గట్టి దెబ్బ'గత దశాబ్దానికి పైగా అంబానీ భారతదేశంలో అత్యంత ధనవంతుడిగా కొనసాగారు. 2022లో అదానీ గ్రూప్ షేర్ల పెరుగుదలతో మొదటిసారి ఆయన అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. అయితే, అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికతో అదానీ గ్రూప్‌నకు భారీ దెబ్బ తగిలింది. దీంతో మార్కెట్ విలువలో 100 బిలియన్ డాలర్లకు పైగా నష్టం వాటిల్లింది. అనంతరం అంబానీ మళ్లీ టాప్ స్థానాన్ని దక్కించుకున్నారు. అలాగే, 2024 మధ్యకాలంలో మౌలిక వసతుల విస్తరణ, ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెరగడం వల్ల ఆయన కంపెనీల షేర్లు మళ్లీ పుంజుకున్నాయి. దీంతో అదానీ మళ్లీ అంబానీని అధిగమించారు. 2025లో కొంతకాలం అంబానీ తిరిగి టాప్‌లోకి వచ్చినా, ఈ నెలలో మళ్లీ అదానీ ముందంజలోకి వచ్చారు. ఆహారం, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, బిజినెస్ ఇంక్యుబేషన్ వంటి రంగాల్లో, డేటా సెంటర్లు, సిమెంట్, మీడియా, రోడ్లు, రైల్వేలు, రియల్ ఎస్టేట్, ఎఫ్‌ఎంసీజీ వంటి అనేక రంగాల్లో విస్తరించి ఉంది. ఇక భారత్ నుంచి చూస్తే, షాపూర్ మిస్త్రీ వారి కుటుంబం, సావిత్రి జిందాల్, లక్ష్మీ మిత్తల్, శివ్ నాడార్, , కుమార మంగళం బిర్లా, సునీల్ మిత్తల్ వారి కుటుంబం, రాధాకృష్ణ ధమానీ, అజీమ్ ప్రేమ్‌జీ బిలియనీర్ ఇండెక్స్‌లో కొనసాగుతున్నారు. గతేడాది, 2024–25 ఆర్థిక సంవత్సరంలో గౌతమ్ అదానీ మొత్తం రూ.10.41 కోట్ల వేతనం అందుకున్నారు. 2023–24లో ఆయన తీసుకున్న రూ.9.26 కోట్లతో పోలిస్తే అది 12% ఎక్కువ. అయితే పరిశ్రమ ప్రముఖులతో పాటు సొంత కంపెనీ ఎగ్జిక్యూటివ్‌ల వేతనం కంటే అదానీ తక్కువ అందుకున్నారు. ఇక, అదానీ కుమారుడు కరణ్ అదానీ, అదానీ పోర్ట్స్ నుంచి రూ.7.09 కోట్లు అందుకున్నారు.

# "హోమ్ లోన్" ఎక్కువగా రావాలంటే



**ఈ "సీక్రెట్స్" తెలుసుకోవాల్సిందే!**

**ఎక్కువ మొత్తంలో "హోమ్ లోన్" కావాలా**

**ఈ టిప్స్‌తో మీ పని ఈజీ అవుతుందంటున్న నిపుణులు!**

ఇటీవల కాలంలో చాలా మందిలో సొంతింటి ఆలోచన పెరిగింది. ఈ కలను సాకారం చేసుకునేందుకు ఎంతో శ్రమిస్తుంటారు. అయితే, ఇంటి పనిలోకి దిగాక ఖర్చు అంచనా వేసిన దానికంటే ఎక్కువగా అవుతుంటుంది. అప్పుడు చాలా మందికి ముందుగా గుర్తొచ్చేవి "హోమ్ లోన్స్". ఇందుకు తగ్గట్టే బ్యాంకులు, హోమ్ లోన్ కంపెనీలు రుణాలు ఇస్తుంటాయి. అయితే, మీరు తీసుకునే హోమ్ లోన్ అవసరమైనంత రావాలంటే ఏం చేయాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే లోన్ మొత్తం పెరుగుతుందో ఈ స్టోరీలో తెలుసుకుందాం. కొత్తగా ఇల్లు కట్టుకోవాలనే ఆలోచనలో ఉన్నవారు కొన్ని టిప్స్‌తో కావాల్సినంత హోమ్ లోన్ పొందవచ్చుంటున్నారు ఆర్థిక నిపుణులు. అలాంటి వాటిల్లో కొన్నింటిని ఇప్పుడు చూద్దాం. క్రెడిట్ స్కోర్ 750+ ఉంటే :ప్రస్తుతం మీరు ఎలాంటి లోన్స్ తీసుకోవాలన్నా క్రెడిట్ స్కోర్ అనేది కీలకంగా మారింది. ముఖ్యంగా లోన్ల విషయంలో బ్యాంకులు లేదా హోమ్ లోన్ సంస్థలు ముందుగా క్రెడిట్ స్కోర్ చూస్తాయి. దీనితో మీ క్రెడిట్ హిస్టరీ, మీ ఆర్థిక అలవాట్లను పరిశీలిస్తాయి. అప్పుడు మీ క్రెడిట్ స్కోర్ 750+ లేదా అంతకంటే ఎక్కువ ఉంటే మీకు కావాల్సినంత హోమ్ లోన్ ఈజీగా వస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, వడ్డీ రేటు కూడా తగ్గే ఛాన్స్ ఉంటుంది. మీ క్రెడిట్ స్కోర్ 800 దాటితే వడ్డీలో 0.5 శాతం వరకు తగ్గింపు కూడా లభిస్తుందని చెబుతున్నారు. ఇప్పటికే ఉన్న రుణాలకు సంబంధించిన ఈఎంఐలు, క్రెడిట్ కార్డు బిల్లులు సకాలంలో చెల్లించడం ద్వారా మంచి క్రెడిట్ స్కోర్ సాధించవచ్చంటున్నారు. **జాయింట్ లోన్ :**మీ కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తుంటే జాయింట్ లోన్ తీసుకోవచ్చు. దీని వల్ల ఎక్కువ మొత్తంలో లోన్ దక్కుతుంది. ఈ లోన్ మీ జీవిత భాగస్వామి, తల్లిదండ్రులు ఎవరితోనైనా కలిసి తీసుకోవచ్చు. ఇలా జాయింట్ లోన్ తీసుకోవడం వల్ల హోమ్ లోన్ త్వరగా రావడమే కాదు ఈఎంఐ భారం కూడా తగ్గుతుందంటున్నారు నిపుణులు. అలాగే, ఇద్దరికి ఆదాయపు పన్ను మినహాయింపు కూడా లభిస్తుందని చెబుతున్నారు. **ఎక్కువ వ్యవధి ఉండేలా :**మీకు పెద్ద మొత్తంలో లోన్ కావాల్సినప్పుడు తిరిగి చెల్లించే వ్యవధిని కూడా వీలైనంత ఎక్కువకాలం ఉండేలా చూసుకోవాలంటున్నారు. దీని వల్ల ఈఎంఐ భారం తగ్గి లోన్ మొత్తం పెరుగుతుందని సూచిస్తున్నారు. అయితే, ఇలాంటి టైమ్‌లో వడ్డీ మాత్రం కాస్త అధికంగానే ఉంటుందని గుర్తుంచుకోవాలి. **తక్కువ :**హోమ్ లోన్ ఎక్కువ మొత్తంలో రావాలంటే మీకు ఉన్న ఇతర అప్పులను క్లియర్ చేసుకోవడం బెటర్. ఇప్పటికే ఉన్న ఈఎంఐలు కొత్త లోన్‌కు అడ్డంకిగా మారే అవకాశం ఉంటుంది. ఇంకా క్లియర్‌గా చెప్పాలంటే ఆదాయంలో 40 శాతానికి మించి జువీ×లు లేకుండా చూసుకోవాలి. మరీ తప్పనిసరి అయితే 50 శాతం వరకు ఈఎంఐలు ఉండొచ్చు. **ఇతర ఆదాయ మార్గాలు :**మీకు జీతంతోపాటు ఇతర ఆదాయ మార్గాలు ఉంటే వాటిని కూడా బ్యాంకుకు తెలియజేయాలి. అంటే ఉదాహరణకు ఇంటి రెంట్లు, బిజినెస్, వ్యవసాయం, వడ్డీలు ఇలా అన్ని రకాల ఆదాయ మార్గాలను లోన్ అప్లికేషన్‌లో పేర్కొనాలి. ఇవి కూడా మీరు లోన్ మొత్తం పెంచుకునేందుకు చాలా బాగా ఉపయోగపడతాయంటున్నారు ఆర్థిక నిపుణులు. చివరగా.. హోమ్ లోన్ అనేది సుదీర్ఘకాలం కొనసాగుతుంది. ఇది రుణగ్రహీత ఆర్థిక భవిష్యత్తును, ఆదాయాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి, హోమ్ లోన్ తీసుకునేవారు ఒకటికి రెండు సార్లు ఆలోచించి అవసరమైనంత మేరకే లోన్ తీసుకోవడం బెటర్ అంటున్నారు. అలాగే, పత్రాల విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. బ్యాంకులు లోన్ మంజూరు కోసం అనేక పత్రాలపై సంతకం తీసుకుంటాయి. అందుకే, సంతకం చేసే ముందు అన్ని పత్రాలను వివరంగా చదవాలి. నియమ నిబంధనలలో ఉన్న చిన్న పాయింటు కూడా భవిష్యత్తులో మీకు ఇబ్బంది కలిగించవచ్చనే విషయాన్ని గుర్తుంచుకోవాలంటున్నారు నిపుణులు.

## మీరు ఉంటున్న అద్దె ఇల్లు కొనాలనుకుంటున్నారా

**ఈ విషయాలు తెలుసుకోండి!**



అద్దె ఇంట్లో ఉంటూ అదే ఇంటిని సొంతం చేసుకోవాలని అనుకోవడం చాలామంది అద్దెదారుల కల. పెరుగుతున్న అద్దెల దృష్ట్యా, తెలిసిన పరిసరాల్లోనే స్థిరపడటం సౌకర్యవంతంగా అనిపించవచ్చు. అయితే, కేవలం ఆ ఇల్లు మీకు బాగా తెలుసు కదా అని గుడ్డిగా కొనుగోలు చేయడం ప్రమాదకరమని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని గురించి మరిన్ని వివరాల్లోకి వెళ్తే..బెంగుళూరు వంటి మెట్రో నగరాల్లో అద్దెలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో, చాలామంది అద్దెదారులు తాము ఉంటున్న అపార్ట్‌మెంట్‌నే కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఉదాహరణకు, హెచ్‌ఎస్‌ఆర్ లేఅవుట్‌లో రూ. 23,000 అద్దె చెల్లిస్తున్న సందీప్ అనే వ్యక్తికి తన యజమాని ఆ ఇంటిని రూ. 80 లక్షలకు అమ్ముతానని ఆఫర్ ఇచ్చారు. ఇంటిపై ఉన్న మమకారంతో ఆయన కొనేయాలనుకున్నారు కానీ, లోతుగా విచారిస్తే ఆ ఆస్తిపై కోర్టు కేసులు ఉన్నాయని తేలింది. అందుకే అద్దెదారుల నియమాల (ువఝుత్ తీబశ్రీవం) ప్రకారం మీరు అద్దెదారుగా ఉన్నా, కొనుగోలుదారుగా మారేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. **1. అసలైన మార్కెట్ విలువను తెలుసుకోండి**మీరు ఉంటున్న ఇల్లు కదా అని యజమాని చెప్పిన ధరకే కొనేయకండి. ఆ బిల్డింగ్ వయస్సు, ప్రస్తుత పరిస్థితిని బట్టి ధరను నిర్ణయించాలి. స్థానిక బ్రోకర్లను సంప్రదించి, అదే అపార్ట్‌మెంట్‌లో లేదా ఆ ఏరియాలో ఇటీవల జరిగిన రిజిస్ట్రేషన్ల వివరాలు సేకరించండి. కేవలం సౌకర్యం కోసం మార్కెట్ రేటు కంటే ఎక్కువ చెల్లించడం తెలివైన పని కాదు. **2. చట్టపరమైన హక్కులు ఇవే..**ఇంటి మొదటి యజమాని నుండి ప్రస్తుత సెల్లర్ వరకు యాజమాన్య గొలుసు స్పష్టంగా ఉందో లేదో తనిఖీ చేయాలి. సేల్ డీడ్, కన్వేయెన్స్ డీడ్ వంటి పత్రాలను సబ్–రిజిస్ట్రార్ కార్యాలయంలో స్వయంగా సరిచూసుకోవాలి. యజమాని ఇచ్చిన కాపీలపైనే ఆధారపడకుండా, సర్టిఫైడ్ కాపీలను స్వయంగా తీసుకోవడం ఉత్తమం. హోమ్ లోన్ తీసుకోవడం వల్ల బ్యాంక్ కూడా తన వంతుగా లీగల్ వెరిఫికేషన్ చేస్తుంది కాబట్టి మీకు అదనపు భద్రత లభిస్తుంది. **3. భవనం వయస్సు , భవిష్యత్తు ఖర్చులు**పాత అపార్ట్‌మెంట్‌లు తక్కువ ధరకు లభించినప్పటికీ, భవిష్యత్తులో మెయింటెనెన్స్ ఖర్చులు భారీగా ఉండవచ్చు. ఆ బిల్డింగ్ స్ట్రక్చరల్ లైఫ్ ఎంత? ఏదైనా రీడెవలప్‌మెంట్ ప్లాన్ ఉందా? అనేది ముందే తెలుసుకోవాలి. సొసైటీ మీటింగ్‌లలో పాల్గొని భవనం పరిస్థితిని ఆరా తీయండి. **4. కేసులు , అప్పులు లేవని నిర్ధారించుకోండి**ఆస్తిపై ఎటువంటి కోర్టు వివాదాలు లేవని నిర్ధారించుకోవడానికి యజమాని పేరు మీద కోర్టు రికార్డులను శోధించాలి. అలాగే, ఆ ఇంటిపై ఏవైనా బ్యాంక్ అప్పులు ఉన్నాయా అనేది ఎన్కంబరెన్స్ సర్టిఫికేట్ ద్వారా తనిఖీ చేయాలి. ఆస్తిపై ఎటువంటి క్లెయిమ్‌లు లేవని సేల్ డీడ్‌లో స్పష్టంగా పేర్కొనాలి. భావోద్వేగంతో కాకుండా వాస్తవాలతో ఆలోచించండిఅద్దె ఇంట్లో ఉండటం వల్ల మీకు ఆ ఇల్లు , పరిసరాలు బాగా తెలుస్తాయి, ఇది ఒక అడ్వాంటేజ్. కానీ ఇదే మీ జాగ్రత్తను తగ్గించకూడదు. అద్దెదారులుగా మీరు పాటించే రూల్స్ వేరు, కొనుగోలుదారుగా మీరు చేసే 'డ్యూ డిలిజెన్స్' వేరు. ధర విషయంలో బేరమాడండి, లీగల్ టైటిల్ క్లియర్ గా ఉంటేనే ముందడుగు వేయండి. బెంగళూరు వంటి నగరాల్లో ఇలాంటి విషయాల్లో జాగ్రత్త వహించడం ముఖ్యం. తద్వారా మీ కష్టార్జితం సురక్షితంగా ఉంటుంది , మీ సొంత ఇంటి కల నిజమైన సుఖాన్ని ఇస్తుంది.

## పెన్షనర్లు, ఉద్యోగులకు పెరగనున్న జీతాలు

**క్యాబినెట్ కీలక నిర్ణయాలు ఇవే!**



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు , పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో డియర్నెస్ అలవెన్స్ పెంపునకు ఆమోదం లభించింది. దీంతో పాటు మరికొన్ని కీలక నిర్ణయాలకు కూడా క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు , పెన్షనర్లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డీఏ హైక్ పై ఎట్టకేలకు స్పష్టత వచ్చింది. కేంద్ర క్యాబినెట్ తాజా సమావేశంలో కరువు భత్యం , కరువు ఉపశమనం (ఙ=)లను 2 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ద్రవ్యోల్బణ పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వం ప్రతి ఏటా జనవరి , జూలై నెలల్లో ఈ అలవెన్స్‌లను సవరిస్తూ ఉంటుంది. లేబర్ బ్యూరో విడుదల చేసే కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా ఈ పెంపును లెక్కిస్తారు. ఆలస్యమైనా అందిన ఊరటసాధారణంగా సెప్టెంబర్ ఆఖరులో లేదా అక్టోబర్ ప్రారంభంలో ప్రకటించాల్సిన ఈ పెంపు, ఈసారి కొంత ఆలస్యమైంది. దీంతో సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ కాన్ఫెడరేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పుడు ప్రభుత్వం అధికారికంగా 2 శాతం పెంపును ప్రకటించడంతో, ఉద్యోగుల జీతాలు , పెన్షనర్ల నెలవారీ పెన్షన్లలో పెరుగుదల కనిపించనుంది. ఏరియర్స్ కూడా త్వరలోనే జమ అయ్యే అవకాశం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని వ్యాఖ్యలుక్యాబినెట్ సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వని పార్టీలు భవిష్యత్తులో రాజకీయ మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రతిపక్షాల తీరు మహిళల పట్ల వారికున్న ప్రతికూల ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఈ విషయాన్ని గ్రామగ్రామానికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బిల్లును వ్యతిరేకించడం ద్వారా వారు దేశ మహిళలను ఓడించారని ప్రధాని మండిపడ్డారు. మరికొన్ని కీలక నిర్ణయాలుకేవలం డీఏ హైక్ మాత్రమే కాకుండా, దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి కూడా క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుందిసావరిన్ మ్యారిటైమ్ ఫండ్: భారతీయ నౌకలకు తక్కువ ధరకు ఇన్సూరెన్స్ కవరేజీని అందించే లక్ష్యంతో రూ. 13,000 కోట్లతో ఈ కొత్త నిధిని ఏర్పాటు చేశారు. పీఎం గ్రామ్ సడక్ యోజన : గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ఈ పథకాన్ని 2028 వరకు పొడిగించారు. ఇందుకోసం అదనంగా రూ. 3,000 కోట్లు కేటాయించారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం నుండి రక్షణప్రస్తుత ధరల పెరుగుదల నేపథ్యంలో కేంద్రం ప్రకటించిన ఈ 2 శాతం డీఏ హైక్ ఉద్యోగులకు కొంత ఊరటనిస్తుంది. జీతంలో పెరుగుదల అనేది ఎప్పుడూ సానుకూల అంశమే అయినప్పటికీ, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఈ పెంపు సరిపోతుందా లేదా అనేది చర్చనీయాంశం. అయినప్పటికీ, పీఎం గ్రామ్ సడక్ యోజన పొడిగింపు , మ్యారిటైమ్ ఫండ్ ఏర్పాటు వంటి నిర్ణయాలు దేశ దీర్ఘకాలిక అభివృద్ధికి దోహదపడతాయని చెప్పవచ్చు.

## వైసీ స్టార్టప్ స్కూల్: లోకల్ ఫౌండర్లకు సరికొత్త ఊతం



ఈ రోజంతా వర్క్‌షాప్‌లు, నెట్‌వర్కింగ్ సెషన్లతో బిజీగా సాగనుంది. ప్రొడక్ట్–మార్కెట్ ఫిట్, హైరింగ్ స్ట్రాటజీల గురించి నిపుణులు లోతుగా వివరిస్తున్నారు. చాలామంది ఇక్కడ తమకు తోడుగా ఉండే కో–ఫౌండర్ల కోసం లేదా తొలి ఇంజనీరింగ్ టీమ్ కోసం వెతుకుతున్నారు. ఈ వాతావరణం భవిష్యత్తులో భారత్ నుంచి మరిన్ని యూనికార్న్ కంపెనీలు పుట్టుకురావడానికి పునాది వేస్తోంది. స్టార్టప్ ప్రయాణానికి కావాల్సిన అన్ని మెళకువలను ఈ ఈవెంట్ అందిస్తోంది. హైదరాబాద్, నోయిడా వంటి ప్రాంతీయ టెక్ హబ్‌లలో కూడా దీనిపై విపరీతమైన ఆసక్తి కనిపిస్తోంది. స్థానిక భాషల్లో అందుబాటులో ఉన్న గైడ్‌లు వివిధ ప్రాంతాల ఫౌండర్లకు ఈ గ్లోబల్ రిసోర్సెస్‌ను అర్థం చేసుకోవడంలో సాయపడుతున్నాయి. చాలామంది కార్పొరేట్ ఉద్యోగులు తమ ఉద్యోగాలకు స్వస్తి చెప్పి, సొంతంగా స్టార్టప్ ప్రారంభించేందుకు ఈ వేదికను ఉపయోగించుకుంటున్నారు. భారతీయ యువత ఆలోచనా విధానంలో వస్తున్న మార్పుకు ఇది నిదర్శనం. సెషన్లు జరుగుతుండగానే సోషల్ మీడియాలో లైవ్ అప్‌డేట్స్, రీల్స్ ట్రెండ్ అవుతున్నాయి. ఇది కేవలం ఒక ఈవెంట్ మాత్రమే కాదు, భారత భవిష్యత్తు కోసం సాగుతున్న ఒక ఉద్యమం. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ తమ బిజినెస్ ఐడియాలను ఎలా ముందుకు తీసుకెళ్లాలో ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో వెనుతిరుగుతారు. ఇక్కడ నేర్చుకున్న పాఠాలు రాబోయే దశాబ్ద కాలంలో దేశ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి. బెంగళూరు మరోసారి దేశపు అసలైన స్టార్టప్ రాజధాని అని నిరూపించుకుంది.

# ప్రేమ, ఆశల కలబోతగా 'రమణి కళ్యాణం' టీజర్!




సహజనటి జయసుధ ముఖ్య అతిథిగా హాజరైన 'రమణి కళ్యాణం' చిత్ర టీజర్ లాంచ్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. సూర్య వశిష్ట, దీప్షిక ప్రధాన పాత్రల్లో విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ ఎమోషనల్ డ్రామాను కైట్స్ క్రియేటివ్స్ బ్యానర్ పై విజయ్ ఆదిరెడ్డి, మనోజ్ చింతిరెడ్డి, శ్రీనాథ్ పసుపులేటి, సంజయ్ వెంపరాల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేసిన జయసుధ మాట్లాడుతూ, ఈ చిత్రాన్ని తాను స్వయంగా చూశానని, ఇది ఒక స్వచ్ఛమైన ఫీల్ గుడ్ మూవీ అని ప్రశంసించారు. ఈ మధ్యకాలంలో చిన్న సినిమాల్లో కూడా అద్భుతమైన కథాబలాలు కనిపిస్తున్నాయని, రమణి కళ్యాణం కూడా ఆ కోవకు చెందినదేనని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా హీరో హీరోయిన్ల సహజ నటన, సంగీతం సినిమాకు పెద్ద ఆకర్షణగా నిలుస్తాయని, మే 22న విడుదల కానున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు థియేటర్లలో చూసి ఆదరించాలని కోరారు. హీరో సూర్య వశిష్ట తన అనుభవాలను పంచుకుంటూ, వీల్ చైర్‌కే పరిమితమై నటించడం ఒక సవాల్‌తో కూడిన అనుభవమని, దర్శకుడు విజయ్ ఈ కథను ఎంతో ప్రాణం పెట్టి తెరకెక్కించారని తెలిపారు. హీరోయిన్ దీప్షిక ఇందులో చూపులేని అమ్మాయి పాత్రలో కనిపించనున్నట్లు చెబుతూ, ఈ కథ విన్నప్పుడు కలిగిన ఎమోషన్ సినిమా చూశాక కూడా అంతే బలంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికీ ఒక కొత్త ఆశను, పాజిటివ్ ఎనర్జీని ఇచ్చే ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌కు బాగా నచ్చుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. దర్శకత్వం వహించిన విజయ్ ఆదిరెడ్డి మాట్లాడుతూ, తన మిత్రుడు రామ్ జగదీష్ అద్భుతమైన మాటలు అందించారని, ఒక మంచి టీమ్ సపోర్ట్‌తో ప్యాషన్ కలిగిన నటీనటులతో ఈ సినిమాను రూపొందించామని వెల్లడించారు.



# బాడీ షేమింగ్ పై స్మృతి మంధాన అదిరిపోయే రియాక్షన్!

భారత మహిళా క్రికెట్ స్టార్ స్మృతి మంధాన అంటే మైదానంలో పరుగుల వరద పారించే 'క్లాస్' ప్లేయర్. కానీ, సోషల్ మీడియాలో కొందరు ఆమె ఫిట్‌నెస్‌ను కూడా ట్రోల్ చేయడం విడ్డూరం. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తనపై వచ్చిన బాడీ షేమింగ్ కామెంట్స్‌కు స్మృతి చాలా కూల్‌గా, అంతే స్ట్రాంగ్‌గా సమాధానం ఇచ్చారు. ఒక అథ్లెట్‌గా ఫిట్‌గా ఉండటం గర్వకారణమని చెబుతూ ట్రోలర్ల నోళ్లు మూయించారు. ఆ వివరాలు చూద్దాం.. ట్రోలర్లకు స్మృతి స్వీట్ వార్నింగ్: మహిళా క్రికెటర్లు మైదానంలో ఎంత కష్టపడతారో మనందరికీ తెలిసిందే. అయితే, స్మృతి మంధాన ఒకసారి స్లీవ్‌లెస్ డ్రెస్ వేసుకున్నప్పుడు ఆమె చేతులకు కండలు ఉన్నాయని కొందరు సోషల్ మీడియాలో ఎగతాళి చేశారు. ఇక దీనిపై ఆమె స్పందిస్తూ.. "కండలు ఉండటం తప్పు అన్నట్లుగా నన్ను ట్రోల్ చేశారు, అది చాలా వింతగా అనిపించింది. నిజానికి ఒక అథ్లెట్‌గా లేదా మనిషిగా కండలు కలిగి ఉండటం, ఫిట్‌గా ఉండటం అనేది అత్యుత్తమమైన విషయం" అని గట్టిగా చెప్పారు. జిమ్‌లో కష్టపడేది అందుకే: మనం ఫిట్‌గా, టోన్డ్ బాడీతో ఉండటానికి జిమ్‌లో గంటల కొద్దీ చెమట ఓడుస్తామని స్మృతి గుర్తు చేశారు. "అంత కష్టపడి సంపాదించుకున్న ఫిట్‌నెస్‌ను చూసి గర్వపడాలి కానీ, ఎవరో ఏదో అన్నారని బాధపడకూడదు" అని ఆమె చెప్పుకొచ్చారు. కేవలం ఇక ఆట కోసమే కాకుండా, ఒక మనిషి ఆరోగ్యంగా ఉండటానికి బాడీ ఫిట్‌నెస్ ఎంత ముఖ్యమో ఆమె మాటల్లో స్పష్టమైంది. పదహారేళ్లకే అంతర్జాతీయ ఎంట్రీ: ఇక ముంబైకి చెందిన ఈ స్టార్ ఓపెనర్ ఆటపై మక్కువతో కేవలం 16 ఏళ్ల వయసులోనే ఇంటర్నేషనల్ క్రికెట్‌లోకి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఇప్పటివరకు వెనక్కి తిరిగి చూసుకోలేదు. ప్రత్యర్థి ఎవరైనా సరే, తన బ్యాట్‌తో సమాధానం చెప్పడమే ఆమెకు తెలుసు. ఇక తాజాగా ఆమె సాధిస్తున్న రికార్డులు చూస్తుంటే, మహిళా క్రికెట్‌లో ఆమె ఒక ధృవతారలా కనిపిస్తోంది. మెగ్ లానింగ్ రికార్డుపై కన్ను: ప్రస్తుతం స్మృతి మంధాన అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. అతి పిన్న వయసులో అంతర్జాతీయంగా 7,000 పరుగులు చేసిన రికార్డు ప్రస్తుతం ఆస్ట్రేలియా ప్లేయర్ మెగ్ లానింగ్ పేరిట ఉంది. లానింగ్ 29 ఏళ్ల 13 రోజులకు ఈ ఘనత సాధించగా, స్మృతి ఇప్పుడు ఆ రికార్డును బ్రేక్ చేసే దిశగా దూసుకుపోతున్నారు. ప్రతి మ్యాచ్‌లోనూ పరుగుల వరద పారిస్తూ భారత్‌కు ఎన్నో విజయాలను అందిస్తున్నారు. బాహ్య సౌందర్యం కంటే శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం ముఖ్యమని స్మృతి మంధాన నిరూపించారు. ట్రోలింగ్ చేసేవారిని పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటూ రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నారు. "హనీ ఈజ్ బెస్ట్" అన్నట్లుగా క్రికెట్‌లో "స్మృతి ఈజ్ బెస్ట్" అని ఆమె నిరూపిస్తున్నారు. ఇక ఫిట్‌నెస్‌ను ఎగతాళి చేసే వారికి ఆమె సమాధానం ఒక కనువిప్పు లాంటిది.

# ఇకపై వారిద్దరు ఒకే మాట..ఒకే బాట!



ప్రస్తుతం తమిళ రాజకీయ, సినీ రంగాల్లో సరికొత్త సమీకరణాలు కనిపిస్తున్నాయి. అగ్ర నటుడు విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సినీ పరిశ్రమలోని ప్రముఖులతో ఆయనకు ఉన్న సంబంధాలు చర్చనీయాంశంగా మారాయి. తాజాగా సూపర్ స్టార్ రజనీకాంత్ ముఖ్యమంత్రి విజయ్ గురించి సానుకూలంగా స్పందించడం ఇరు వర్గాల అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ పరిణామం కోలీవుడ్‌లో అగ్ర తారల మధ్య ఉండే పరస్పర గౌరవానికి నిదర్శనంగా నిలుస్తోంది. నేడు మీడియా ప్రతినిధులు ముఖ్యమంత్రి విజయ్ పాలన , రాజకీయ ప్రస్థానం గురించి అడిగిన ప్రశ్నకు రజనీకాంత్ అత్యంత హుందాగా స్పందించారు. విజయ్ తన పట్ల చూపిస్తున్న నిబద్ధతను, ప్రజల కోసం ఆయన పడుతున్న తపనను రజనీ కొనియాడారు. రజనీ కాంత్ వంటి దిగ్గజం, తోటి నటుడు ప్రస్తుత రాజకీయ నాయకుడిపై ఇలాంటి ప్రశంసలు కురిపించడం తమిళ రాజకీయాల్లో సానుకూల వాతావరణాన్ని సృష్టించింది. రజనీకాంత్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి విజయ్ స్పందించి సూపర్ స్టార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రజనీకాంత్ తనపై చూపిన నమ్మకం , అందించిన శుభాకాంక్షలు తనకు మరింత బాధ్యతను గుర్తు చేస్తున్నాయని విజయ్ పేర్కొన్నారు. చలనచిత్ర రంగంలో తనకు సీనియర్ అయిన రజనీకాంత్ నుండి ఇలాంటి మద్దతు దక్కడం తన రాజకీయ ప్రయాణంలో గొప్ప ప్రోత్సాహమని అభి ప్రాయపడ్డారు. ఈ ప్రతిస్పందన ఇద్దరి మధ్య ఉన్న ఆరోగ్యకరమైన అనుబంధాన్ని మరోసారి చాటిచెప్పింది. గతంలో బాక్సాఫీస్ వద్ద రికార్డుల కోసం పోటీ పడిన ఇద్దరు దిగ్గజాలు సామాజిక , రాజకీయ వేదికలపై పరస్పర గౌరవాన్ని ప్రదర్శించడం విశేషం. రజనీకాంత్ అభిమానులు , విజయ్ అభిమానులు సోషల్ మీడియాలో ఈ ప రిణామాన్ని వేడుకలా జరుపుకుంటున్నారు. సినిమాల పరంగా ఇద్దరి మధ్య ఎంతటి పోటీ ఉన్నా? వ్యక్తిగతంగా ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఇద్దరు ఒకే మాటపై ఉండటం విశేషమని విశ్లేషకులు భావిస్తున్నారు. తమిళనాడు రాజకీయాల్లో సినీ గ్లామర్‌కున్న ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. రజనీకాంత్ మద్దతు రాజకీయంగా ఎంతో ప్రభావాన్ని చూపుతాయనడంలో సందేహం లేదు. విజయ్ పాలనపై రజనీకాంత్ సంతృప్తి వ్యక్తం చేయడంతో తటస్థ ఓటర్లలో, అభిమానుల్లో విజయ్ పట్ల మరింత సానుకూలత పెరిగే అవకాశం ఉంది. రాబోయే కాలంలో ఇద్దరు దిగ్గజాల మధ్య మరిన్ని చర్చలు జరిగే అవకాశం ఉందనే ఊహాగానాలు కూడా మొదలయ్యాయి. విజయ్ - రజనీకాంత్ మధ్య చోటుచేసుకున్న ఆత్మీయ సంభాషణ తమిళనాడులో ఓ కొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలుకుతోంది. విమర్శల కంటే పరస్పర సహకారం , గౌరవంతో ముందుకు సాగడం ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరం. రజనీకాంత్ తన అనుభవంతో ఇచ్చిన సలహాలు, విజయ్ తన ఉత్సాహంతో చేస్తున్న పనులు కలిసి తమిళనాట ఎలాంటి మార్పులు తెస్తాయో వేచి చూడాలి.

# బన్నీతో సీరత్ కపూర్.. హీరోయిన్ గట్టి క్లాస్ పీకిందిగా!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బ్యూటీ సీరత్ కపూర్ మధ్య ఉన్న ఫ్రెండ్ షిప్ పై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చలు మరోసారి హాట్ టాపిక్‌గా మారాయి. రీసెంట్ గా బన్నీ పుట్టినరోజు సందర్భంగా సీరత్ షేర్ చేసిన ప్రైవేట్ జెట్ ఫోటోలు, వాటిపై వచ్చిన కామెంట్లు ఇప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. ముఖ్యంగా ఓ నెటిజన్ చేసిన అసభ్యకర కామెంట్ కు సీరత్ ఇచ్చిన ఘాటు సమాధానం నెట్టింట వైరల్ అవుతోంది. ఇటీవల అల్లు అర్జున్ తన 44వ పుట్టినరోజు జరుపుకున్నారు. ఆ సందర్భంగా సీరత్ కపూర్ సోషల్ మీడియాలో బన్నీతో కలిసి ప్రైవేట్ జెట్ లో దిగిన కొన్ని అ న్‌సీన్ ఫోటోలను షేర్ చేస్తూ ప్రత్యేకంగా విషెస్ తెలిపింది. "హ్యాపీ బర్త్ డే బన్నీ.. మీరు మీ కళను, సంబంధాలను ఎంతో సహజంగా, హుందాగా బ్యాలెన్స్ చేస్తారు. తెరపై, తెర వెనుక మరిన్ని విజయాలు అందుకోవాలి" అంటూ ఆమె పోస్ట్ చేసింది. చివర్లో లవ్ సింబల్ కూడా యాడ్ చేసింది. అయితే సీరత్ కపూర్ పోస్ట్ పెట్టిన తర్వాత సోషల్ మీడియాలో వీరిద్దరి మధ్య రిలేషన్ ఉందంటూ కొందరు నెటిజన్లు ఊహాగానాలు మొదలుపెట్టారు. తాజాగా సీరత్ తన ఇన్ స్టాగ్రామ్ లో మరో ఫోటో షేర్ చేయగా, ఓ నెటిజన్ లిమిట్స్ క్రాస్ చేసి అల్లు అర్జున్ ప్రాపర్టీ అంటూ కామెంట్ చేశాడు. ఆ కామెంట్ పై ఇప్పుడు సీరత్ ఫుల్ ఫైర్ అయ్యి గట్టి క్లాస్ పీకారు. "చివర్లో హార్ట్ ఎమోజీ పెట్టినంత మాత్రాన మీరు చెప్పిన మాటలు గౌరవప్రదంగా మారిపోవు సార్. ఒక మహిళ ఎప్పటికీ ఎవరి ఆస్తి కాదు. ఆమెకు తనకంటూ వ్యక్తిత్వం, కలలు, స్వరం ఉంటాయి. గౌరవించడం నేర్చుకోండి. కానీ ఇలా ప్రాపర్టీ రైట్స్ ఉన్నట్లు మాట్లాడొద్దు" అంటూ ఆమె స్ట్రాంగ్ రిప్లై ఇచ్చారు. అయితే సీరత్ ఇచ్చిన సమాధానానికి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. మహిళలను వస్తువుల్లా చూడటం సరైంది కాదని, వ్యక్తిగత గౌరవం ప్రతి ఒక్కరికి ఉండాలని ఆమె చెప్పిన విధానం చాలా మందిని ఆకట్టుకుంది. పలువురు నెటిజన్లు కూడా సరైన సమాధానం ఇచ్చారని, ఇలాంటి కామెంట్లకు ఇదే కరెక్ట్ కౌంటర్ అంటూ ఆమెకు సపోర్ట్ చేస్తున్నారు. ఇక అల్లు అర్జున్ అభిమానులు కూడా ఈ వివాదంపై స్పందిస్తున్నారు. కేవలం ఫ్రెండ్లీ పోస్టును తప్పుగా అర్థం చేసుకుని అనవసరమైన రూమర్లు క్రియేట్ చేయడం సరికాదని కామెంట్లు చేస్తున్నారు. సినీ ఇండస్ట్రీలో కూడా వీరిద్దరి మధ్య ఉన్నది మంచి స్నేహమే తప్ప మరేదీ కాదని టాక్ వినిపిస్తోంది. గతంలో కూడా బన్నీ- సీరత్ కలిసి కనిపించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయిన సందర్భాలు ఉన్నాయి. అయితే సీరత్ కపూర్ 2014లో వచ్చిన రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత టైగర్, రాజు గారి గది 2, కృష్ణ అండ్ హిజ్ లీల, భామాకలాపం 2, మనమే వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆమె పలు కొత్త ప్రాజెక్టులతో బిజీగా ఉన్నట్లు సమాచారం.

# సమంత సరికొత్త ఫ్యాషన్ విన్యాసం



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు తన అద్భుతమైన స్టైలింగ్‌తో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. పాపులర్ -ది నాడ్- మ్యాగజైన్ కవర్‌షూట్ కోసం సామ్ ధరించిన సరికొత్త అవుట్‌ఫిట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. ఫ్యాషన్ ప్రపంచంలో సమంత ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటుందని ఈ తాజా వీడియో నిరూపిస్తోంది. సామ్ ధరించిన రంగుల ఎంపిక నుండి తన బాడీ లాంగ్వేజ్ వరకు ప్రతిదీ ఎంతో ప్రొఫెషనల్‌గా -ఆకర్షణీయంగా ఉంది. 00:05 / 02:25 ఈ ఫోటోషూట్‌లో ప్రధాన ఆకర్షణ తను ధరించిన -చిలుకాకు పచ్చ- రంగు గౌను. ఈ రంగు సమంత ఛాయకు మరింత గ్లామర్‌ను జోడించింది. దానికి తోడు తన టోన్డ్ థై సొగసును ఎలివేట్ చేసేలా డిజైన్ చేసిన బ్లాక్ మిడీ సమంత రూపాన్ని ఎంతో స్పైసప్ చేసింది. ట్రెడిషనల్ రంగులకు మోడ్రన్ కట్స్ జోడించి సమంత ప్రదర్శించిన ఈ సరికొత్త రూపం ఫ్యాషన్ ప్రియులకు కనువిందు చేస్తోంది. వీడియోలో గాలికి ఎగిరే ఆ చున్నీ ఫోటోషూట్‌కు ఒక డైనమిక్ వైబ్ ని ఇచ్చింది. సాధారణంగా కదలిక లేని ఫోటోల కంటే ఇలా మూవ్‌మెంట్ ఉన్న గ్లింప్స్ ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకుంటాయి. సమంత తన పర్ఫెక్ట్ టోన్డ్ బాడీని చూపిస్తూ ఇచ్చిన పోజులు ఫిట్‌నెస్ విషయంలో తన అంకితభావాన్ని చాటిచెబుతున్నాయి. ఈ ఫోటోషూట్‌లోని ప్రతి ఫ్రేమ్ ఏదో ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. మ్యాగజైన్ కవర్‌షూట్‌లు అంటేనే సెలబ్రిటీల వ్యక్తిత్వాన్ని కొత్తగా ఆవిష్కరించేవి. సమంత ది నాడ్ ఫోటో షూట్‌లో కేవలం అందంగా కనిపించడమే కాదు... ఒక పరిపూర్ణమైన ఫ్యాషన్ ఐకాన్‌గా తన ముద్ర వేసింది. సమంత ఫ్యాషన్ సెన్స్ నిజంగానే -మైండ్ బ్లోయింగ్- అనిపించేలా ఉంది. వైవిధ్యమైన దుస్తులను ధరించడంలో ప్రయోగాత్మకత, ధైర్యం, ఆత్మవిశ్వాసం ఈ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఓవరాల్ గా సమంత మరోసారి తన గ్లామర్ పవర్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. కేవలం సినిమాల్లోనే కాకుండా ఇలాంటి హై-ఎండ్ ఫ్యాషన్ షూట్స్‌లో కూడా తనే రాణి అని నిరూపించుకుంది. సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం సినిమా ప్రమోషన్స్ పైనే ఫోకస్ చేసింది. దీనికి కారణం నిర్మాతగాను సత్తా చాటాలనే పట్టుదల.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com